

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 23, జూలై 2024 16 పేజీలు


2 లో..

# ముంపు ముప్పు



- అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి సీతక్క
- సమస్యాత్మక ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం
- బొగత జలపాతం వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం
- భోజన ఏర్పాట్లతో మంత్రి సీతక్కకు ఆహ్వానం పలికిన పీర్ల కృష్ణబాబు



ములుగు క్రైమ్, ప్రభాతవార్త : జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల రహదారులను ముంచెత్తిన వరదలతో జనజీవనం స్తంభించిపోయింది.

# ఉగ్రరూపం దాలుస్తున్న గోదావరి



16 పేజీలో

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- 12-30 మీటర్ల ఎత్తు నుండి ప్రవహిస్తున్న ప్రాణహిత నీరు
- పుష్కర ఘాటును సందర్శించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వారం రోజుల నుండి మహారాష్ట్ర నుండి ప్రవహిస్తున్న ప్రాణహిత నదిలో భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో కాళేశ్వరం లోని త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తుంది దీంతో సోమవారం రోజున నీటిమట్టం 12'30 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించడం వలన అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

# గండం గట్టెక్కింది

- పెనుగోలు గుట్టలో చిక్కుకున్న పోలీసులు
- రిస్క్యూ ఆపరేషన్ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలింపు



వాజేడు, ప్రభాతవార్త:

వారం రోజుల క్రితం కూబింగ్‌కు వెళ్లిన పోలీసులు పెనగోలు గుట్టలో చిక్కుకోగా, వారిని సోమవారం హెలికాప్టర్ ద్వాఆర మండలంలోని మండపాక హెలికాప్టర్ ద్వారా తరలించడంతో పెద్ద గండం గట్టెక్కినట్లయింది.

16 పేజీలో




# ముంపు ముప్పు

*మొదటి పేజీ తరువాయి*

జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల రహదారులను ముంచెత్తిన వరదలతో జనజీవనం స్తంభించిపోయింది. పగటి వేళ ముసురు వాన కురుస్తుండగా రాత్రిళ్లు వాన దంచి కొడుతుంది. జిల్లాలోని పలు మండలాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన వర్షాతో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాలు ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు పునరావాస కేంద్రాలకు తరలించారు ముంపు ముంగిట నిలిచిన ములుగు జిల్లా ప్రజలకు మంత్రి సీతక్క అండగా నిలిచారు.

**ప్రజలకు అందుబాటులో కంట్రోల్ రూమ్..**
**24 గంటలు అధికారుల పర్యవేక్షణ..**

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి సహాయం పొందాలని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ఎస్పీ శబరీష్ లతో కలిసి ములుగు మండలంలోని రాళ్ళవాగు, మెడివాగు, గోవిందరావుపే మండలంలోని దయ్యాల వాగు,



గుండ్లవాగు, తాడ్వాయి మండలంలోని నార్లాపూర్‌చింతల క్రాస్ జంపన్న వాగు, వాజేడు మండలంలోని పూసుర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రాజెక్టు నగర్, వెంగ్లాపూర్ గ్రామస్తులను కలసి వరద ఉధృతితో అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని ప్రజలను కోరారు. వరద వలన దెబ్బతిన్న వంతెనల వద్ద రవాణా వ్యవస్థను కొనసాగించడానికి తాత్కాలిక మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని తెలిపారు. చేపలు పట్టడానికి ఎవరు నీటి ప్రవాహాలలోకి వెళ్లకుండా చూడాలని, రోడ్లపై నీటి ప్రవాహం అధికంగా ఉన్నచో రవణా నిలిపివేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ముఖ్యంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జలపాతాల వద్ద నీటిలో దిగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

**సమస్యాత్మక ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం ...**

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని, వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తామని దొడ్ల, కొండాయి జంపన్న వాగుపై 9.30 కోట్లతో నూతన వంతెన, ఐదు కోట్ల రూపాయలతో బొగ్గుల వాగుపై నూతన వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు ఎన్నికల కోడ్ కారణంగా బ్రిడ్జిల నిర్మాణ పనులలో జాప్యం జరిగిందని మంత్రి తెలియజేశారు. గతంలో జంపన్న వాగు వరద ఉధృతి పెరగడంతో లోలెవెల్ వంతెన పై వరదనీరు చేయడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని త్వరలోనే దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించడం కోసం హై లెవల్ వంతెనకు ప్రతిపాదనలు పంపంచామని, వచ్చే జాతర వరకు హై లెవెల్ వంతల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. త్వరలో మంగపేట మండలంలో వరద ముంపు సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయని నూతన టెక్నాలజీతో చేపడుతున్న కరకట్ట నిర్మాణం పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని మంత్రి సీతక్క అన్నారు.

**170 పునరావాస కేంద్రాలు ఏర్పాటు**
**చేశామన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్...**

గత సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక ప్రజలకు ఎలాంటి ఉండోద్దనే ఉద్దేశంతో జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో ప్రత్యేక



ఒక అధికారిక బృందాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో రెస్పాన్స్ ఫోర్స్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను నియ మించామన్నారు. ప్రతి రెండు గంటలకు జంపన్న వాగు వరద ఉధృతి పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఆగస్టు 31వ తేదీ వరకు అధికార యంత్రాంగం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ రెండు నెలలకి సరిపడ నిత్యవసర వస్తువులు అందజేసి, వైద్య సహాయం అవసరమైన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తూ ములుగు జిల్లా 170 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్‌తెలిపారు.

**బోగతా జలపాతం వద్ద ఇందర మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం..**

చీకుపల్లి గ్రామంలో బోగత వాటర్ ఫాల్స్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి సీతక్క, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి ప్రారంభించారు. బోగత జలపాతంను సందర్శించి వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

**భోజన ఏర్పాట్లతో మంత్రి సీతక్కకు ఆహ్వానం పలికిన పీర్ల కృష్ణ బాబు..**

అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీతక్కతో కలిసి గిరిజనుల అభివృన్నతికి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పీర్ల కృష్ణబాబు తన స్వగృహంలో తన కుటుంబం సభ్యులతో కలిసి మంత్రి సీతక్కకు పుష్ప గుచ్చం అందించి ఆహ్వానం పలికారు. ములుగు జిల్లా కేంద్రం నుండి వెంకటాపురం వరకు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ సాగిన మంత్రి సీతక్క పర్యటనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పర్యటన ఆధ్యంతం మంత్రి వెన్నంటే ఉన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా వెంకటాపురం విచ్చేసిన మంత్రి సీతక్కకు ప్రజలు బ్రహ్మరంథం పట్టారు. సన్నటి చిరుజల్లులు నడుము చల్లగాలిన సైతం లెక్క చేయక మంత్రి పర్యటనలో ప్రజలు అనేక మంది బాగమాయ్యరు. బోగత జలపాతం సందర్శన ముగించుకున్న మంత్రి వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న పీర్ల కృష్ణబాబు ఆహ్వానం మేరకు వాటి ఇంట ఆతిథ్యం స్వీకరించారు. వందలాదిమందికి భోజన సదుపాయ ఏర్పాటు చేసిన కృష్ణబాబుని అన్నదాత సుఖీభవ అంటూ ప్రజలు కొనియాడారు. ఈ సందర్భంగా పీర్ల కృష్ణ బాబు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాల అంకురార్పణకు తనకు మార్గదర్శకురాలిగా నిలిచినమా సీతక్క తమ్ముడిగా తాను చేపట్టే సేవలలో పరులకు సాయపడాలనే లక్ష్యంతో ఈ రోజు మా సీతక్కకు మా ఆత్మీయ అతిథులందరికి ఆతిథ్యం ఇచ్చానని చిరునవ్వుతో చెప్పారు.

## 2024-25పాలసీ సంవత్సరానికి రైతులు భీమా చేయించుకోవాలి

*రాయపర్తి, జూలై 22 ప్రభాతవార్త :*

ఇంతకు ముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ2024-25పాలసీ సంవత్సరానికి రైతులు భీమా చేసుకోవడానికి అవకాశం ఉన్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. ధరణి పోర్టల్‌లో జూన్28, 2024వ తేదీలోపు పట్టా చేసుకున్న రైతులు ఈ పథకానికి అర్హులు అని, ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించిందన్నారు. రైతులు 18నుంచి 59సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, పట్టాదారులు జన్మించిన తేదీ నుంచి ఆగస్టు 14, 1965నుంచి 14 ఆగస్టు, 2006మధ్య ఉండాలన్నారు. వయసు పక్కాగా ఆధార్‌కార్డు ప్రకారమే తీసుకుంటారని, అందులో ఎలా ఉంటే అదే ప్రామాణికం అన్నారు. ఎన్నిచోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే భీమాకు అవకాశం ఉంటుందన్నారు. రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్ ఏఈఓకు అందచేయాలన్నారు. ఇప్పుడు మీరు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు భీమా చేసుకోవడానికి అవకాశం ఉండదని సూచించారు.




## సరస్సులను తలపిస్తున్న ఖాళీ స్థలాలు

**ప్రతిఏటా ఇదే తంతు.. మారని అధికారుల తీరు**
**ముంపు ప్రాంతంలో ముందస్తు చర్యలు అంతంత మాత్రమే**
**వరదలొస్తే ప్రజా జీవనం అస్తవ్యస్తం**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త*







వర్షాకాలం రాగానే ఆందోళన కలిగించి అందరి దృష్టిని మళ్లించే ముంపు ప్రాంతం గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ ప్రతిఏటా ఈ డివిజన్‌లోని ముంపు ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, సాయినగర్ కాలనీ, సంతోషిమాత కాలనీ, గుడి వెనుక ప్రాంతం, 12మోరీలు, భద్రకాళి బండ్ పరివాహక ప్రాంతాలు గత కొన్ని సంవత్సరాల కంటే గత ఏడాది భారీ వర్షాల కారణంగా ఈ కాలనీలు పూర్తిగా జలమయ్యాయి. ఈ కాలనీలోని ఇండ్లు, బహుళ అంతస్తుల మొదటి అంతస్తు పూర్తిగా వరద నీటిలో మునిగాయి. ప్రాణ నష్టం తప్పినా అపార ఆస్తి నష్టం వాటిల్లింది. ఇందుకు కారణం గత ప్రభుత్వంలో సంబంధిత ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అండదండలు, బల్దియా అధికారుల కనుసన్నల్లో విచ్చలవిడిగా అనుమతులు లేని బహుళ అంతస్తులు అక్రమ నిర్మాణాలు, ఎప్డిఎల్లో కొంతమంది బడాబాబులకు అనుమతులు ఇచ్చిన పేద, మధ్య తరగతి ప్రజలకు అనుమతులు మంజూరు చేయకపోవడం గమనార్హం. నాలా కబ్జాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన జరగాల్సిన అనర్థమంతా జరిగిపోయింది. హైకోర్టు ఆదేశాలతో హడావిడిగా శనివారం తెల్లవారు జామున బల్దియా, ఇరిగేషన్ సంబంధిత అధికారులు సంయుక్తంగా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన ఏసి షెడ్లు, ప్రహారీ గోడలు, మాత్రమే కూల్చివేసి బడాబాబుల భవనాలను మాత్రం వదిలేశారని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు మండి పడుతున్నాయి. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ఈ వర్షాకాలంలో పైన ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసి ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత అధికారులు సిబ్బంది కూడా సమన్వయంతో పని చేస్తేనే విపత్తు నుంచి ప్రజలను రక్షించడంతో పాటు ఆస్తి నష్టం జరగకుండా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## దుర్వాసనతో బల్దియా మరుగుదొడ్డి

**విరిగిన మూత్రశాల బేషన్**
**బ్లీచింగ్ పౌడర్‌తో సరిపెడుతున్న సిబ్బంది**
**పట్టించుకోని అధికారులు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ అనేక వార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. పరాయి దేశం వారు, పక్క రాష్ట్రాల వారు మన నగరానికి వచ్చి బల్దియా చేపడుతున్న, చేపట్టిన పథకాలు ముఖ్యంగా పారిశుధ్యం మీద అనేక సందేహాలు నివృత్తి చేసుకుని నగరానికి బల్దియా అందిస్తున్న సేవలు భేష్ అని కొనియాడుతున్నారు. తీరా నగరం సరే బల్దియా ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం అనుకుని ఉన్న మరుగుదొడ్డిలో బేషన్ విరిగిపోయి మల,మూత్రాలతో నిండిపోయి దుర్వాసనతో ప్రజావాణికి వచ్చే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. ఇంత గొప్ప వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కేవలం ఓ మరుగుదొడ్డిలో ఇంత దుస్థితి నెలకొన్నందుకు దీనిని పట్టించుకోని సంబంధిత అధికారులను మెచ్చుకోవాల్సిందేనని నవ్వుకుంటున్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

కేసముద్రం, జూలై 22, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రాభివృద్ది సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పంట రుణాల చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సందర్భంగా పిఎసిఎస్, మండల పరిషత్ కార్యాలయాల్లో వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సిఎం రేవంత్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రూ.31వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసి రైతుల హృదయాలను దోచుకున్నారన్నారు. పిఎసిఎస్ పరిధిలోని సభ్యులుగా ఉన్న రైతులకు పంట రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేసి అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి తరలివెళ్లారు. అక్కడ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయ చెక్కులు పంపిణీ చేసారు. అనంతరం స్థానిక రైతు వేదిక భవనంలో నిర్వహించిన సాధికారత మండల సమాఖ్య 19వ వార్షికోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్నదన్నారు. మహిళల



సంక్షేమం కొరకు ఇప్పటి వరకు పలు పథకాలను కొనసాగించడం జరుగుతున్నదన్నారు. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు కూడా బీమా సౌకర్యం కల్పించడం జరుగుతున్నదన్నారు. మహిళాభివృద్దే ధ్యేయంగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా మహిళలు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మురళీనాయక్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, డిసిసిబి మేనేజర్ సింధు, డిఆర్‌డిఎ ఎపిడి జయశ్రీ, డిపిఎం శ్రీనివాస్, ఎపిఎం రాజ్‌వీర్, బ్యాంక్ మేనేజర్లు, అల్లం నాగేశ్వర్‌రావు, దస్రునాయక్, బండారు దయాకర్‌లు పాల్గొన్నారు

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణచారి

పరకాల, జూలై 22, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రము చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పూర్ణచారి మాటలాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కుల గణన, బీసీ కమీషనర్ నివేదిక ఆధారంగా అధికారంలో వచ్చిన ఆరు నెలలోపే బీసీ రిజర్వేషన్లు పెంపొందిస్తామని అలాగే కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతాం అన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2వ దశ గొర్రెల పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. జరిగిన మొదటి విడత కుంభకోణంలో గత ప్రభుత్వాన్ని కేసిఆర్‌ని కాపాడే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధికొ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారులు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరె నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారన్నారు. సమయం గడుస్తున్నప్పటికి రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిట్టల పంపిణీ చేయకుండా, బిడ్డు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్లుగా అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలకు చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో ధర్నాలు నిరసనలు ధర్నాలు చేపడుతామని పూర్ణచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఇంచార్జి పగడాల కాళీప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, మండల అధ్యక్షుడు మస్కు దేవేందర్, రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్, కన్వీనర్ మల్క ప్రసాద్, ఎస్సీ మోర్చా నాయకుడు రాజభద్రయ్య, సీనియర్ నాయకులు గాజుల నిరంజన్, విజేందర్‌రావు, రామకృష్ణ, నగేష్, సంతోషన, రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోకు హాజరు కావాలి

గూడూరు, జూలై 22, (ప్రభాతవార్త)

ఫోటో టెక్, తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లు తరలివెళ్లాలని అసోసియేషన్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ కోరారు. గూడూరులో సోమవారం ఎక్స్‌పో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో రెండు తెలుగు రాష్ట్రాల ఫోటో, వీడియో గ్రాఫర్లందరికీ పండుగలాంటిదన్నారు. పెద్ద సంఖ్యలో ఇక్కడి నుండి తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్



ప్రతినిధులు అయినవోలు బాలచందర్, అజ్మీర వెంకట్, ప్రభాకర్, లాల్‌సింగ్, సురేష్, స్వామి, రాజు, సతీష్, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

## అయోధ్యాపురంలో దాశరథి జయంతి

గూడూరు, జూలై 22, (ప్రభాతవార్త)



దాశరథి కృష్ణమాచారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం జయంతి వేడుక నిర్వహించారు. ఈమేరకు దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రచయితగా ఆయన తెలంగాణ ప్రజలకు అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమైనదన్నారు. తుపాకి తూటాల కన్నా శక్తివంతమైన రచనలను అందించిన దాశరథిని తెలంగాణ సమాజం మరచిపోలేదన్నారు. తెలంగాణ ప్రజల విముక్తి కొరకు తన జీతితాన్ని ధారపోసిన మహనీయుడుగా దాశరథి అందరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో దాశరథి జయంతి

కేసముద్రం, జూలై 22, (ప్రభాతవార్త)



కేసముద్రంలోని వివేకవర్ధిని పాఠశాలలో సోమవారం తెలంగాణ కవి దాశరథి రంగాచార్య శతజయంతి వేడుకలను నిర్వహించారు. ఈమేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా తెలంగాణ ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించారని ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ అన్నారు. దాశరథి కవిగానే కాకుండా పలు ఉద్యోగాల్లో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పెంకుటిల్లు

గూడూరు, జూలై 22, (ప్రభాతవార్త)

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని దొరవారితిమ్మాపురం ఆదివాసి గ్రామంలో పెనక ప్రశాంత్‌కు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ ప్రశాంత్ తన కుటుంబంతో ఈ ఇంట్లో ఉంటున్నాడు. మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి పెంకుటిల్లు కురుస్తుండడంతో ఆదివారం రాత్రి అదే గ్రామంలోని తన సోదరి ఇంటికి వెళ్లి భార్యభర్తలు అక్కడే పడుకున్నారు. అయితే అదే రాత్రి పెంకుటిల్లు కూలిపోయింది. దీంతో వారు పెద్ద ప్రమాదం నుండి బయటపడినట్లయింది. ప్రశాంత్‌కు చెందిన ఇల్లు పూర్తిగా నేలమట్టం కాగా గ్రామస్తులు అక్కడికి చేరుకొని ఆయనకు ధైర్యం చెప్పారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పరకాల, జూలై 22, (ప్రభాతవార్త)

తమ ఇండ్ల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరకాల మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని పలు కాలనీల్లో మురికి కాల్వలలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలనీలలో మున్సిపల్ కార్మికులతో పరిసరాల పరిశుభ్రత చెత్తా చెదారాల తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ వేయించడం జరిగిందన్నారు. వర్షాకాల నేపథ్యంలో ప్రజలు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. చిన్న పిల్లలను వృద్దులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతలో శ్రద్ధ వహిస్తూ ఎలాంటి వ్యాధులు లేకుండా ఆరోగ్య వార్డుగా ప్రకటించుకుందామని పిలుపునిచ్చారు. దీనికొరకు అందరు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

-ఒకటవ వార్డులో....

పట్టణంలోని ఒకటవ వార్డులో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్డులోని ఈఎస్ఐ తదితర కాలనీలో వర్షాలకు రోడ్డు కిరువైపుల పిచ్చిమొక్కలని సోమవారం మున్సిపల్ సిబ్బందితో స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ తొలగింప చేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ఇంటి ముందు చెత్త చెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పచ్చి గడ్డి పెరగడం వల్ల విష పురుగులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇట్టి పరిసర ప్రాంతాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. అపరిశుభ్రత కారణంగా వైరల్ జ్వరాలు విష జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్సోళ్లు కళ్లు తెరువాలే

**-మేడిగడ్డ పదిలక్షల క్యూసెక్కుల నీళ్లకు తట్టుకుని నిలబడ్డది**

**-బ్యారేజ్ బూచి చూపి లక్ష ఎకరాలను ఎండపెట్టిండ్లు**

**-లక్ష కోట్ల అవినీతి జరిగిందని బదనాం చేసిండ్లు**

**-మూసీనదికి మూడు సార్లు రేట్ల పెంచిన ఘనత కాంగ్రెస్‌దే**

**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



*మహాదేవపూర్(కాటారం) జూలై 22, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు పని అయిపోయిందని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పాలకులు కళ్లు తెరిచి చూడాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారెజ్ ను ఆయన సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారీ వర్షాలు, వరదలు కారణంగా ప్రాజెక్టులోకి భారీగా నీరు వస్తుందని, సుమారు పది లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేసి నిటిని వృధాగా పంపిస్తునారని ఆయన అన్నారు. ఈనాడు పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకొనొ నిలబడిన మేడిగడ్డ బ్యారేజ్ చరిత్ర సృష్టిస్తోందన్నారు. అలాంటి బ్యారేజ్‌ని బూచి చూపి మాజీ సీఎం కేసిఆర్, బీఆర్ఎస్ సర్కార్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ ఫిల్లర్లు కుంగిపోతే లక్షకోట్ల అవినీతి జరిగిందని బదనాం చేశారని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 83వేల కోట్ల ఖర్చు అయిందన్నారు. ఇందులో మూడు బ్యారేజ్‌లు, వేల కిలోమీటర్ల పైప్‌లైన్‌లు, టన్నెల్‌లు, సబ్‌స్టేషన్‌లతో పాటు భూసేకరణ కూడా ఉందన్న విషయాన్ని గుర్తించకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలకు ఈ విషయం తెలియకుండా కేవలం మేడిగడ్డ బ్యారేజ్‌కే లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు నమ్మించి ప్రజల ముందు దోషిగా నిలబెట్టే కుట్ర చేశారన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌లో 85 గేట్లు 86 ఫిల్లర్ల నిర్మాణానికి రూ. 3600 కోట్లు ఖర్చు అయ్యాయని, అందులో రెండు ఫిల్లర్లకు క్రాక్ వస్తే లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి మూసీ నదిని ముందుకు తీసుకువచ్చి ఒకసారి రూ. 50వేల కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు రూ. 70వేల కోట్లు అని మరోసారి సీఎం ఏకంగా లక్షా యాభై వేల కోట్లు అంచనా అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆరు మాసాల పాలనలో ఒకనదికి మూడుసార్లు అంచనాను పెంచడం కాంగ్రెస్‌కి దక్కిందన్నారు. బ్యారేజ్ బూచి చూపి లక్షల ఎకరాలను ఎండబెట్టారని, లక్షలాది మంది రైతులను రోడ్డున పడేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూరలేదని ఎంతో మంది విమర్శలు చేశారని, కానీ ప్రాజెక్టును ఖాళీ చేసిన తర్వాత భూగర్బజలాలు అడుగంటిపోయి బోర్లు వేస్తే 800ఫీట్లకు పడిపోయిన విషయాన్ని గుర్తించి ప్రాజెక్టు గొప్పతనం రైతులకు అర్థం అయిందని అన్నారు. తెలంగాణకు అన్నం పెట్టేది కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆనాడు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని ఆయన గుర్తు చేశరు. పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహంలో ఒక్క ఫిల్లరు కదలలేదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి చూడాలని ఆయన హితవు పలికారు. వారివెంట స్థానిక నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## ఇంటింటా ఇన్నోవేటర్‌కు ప్రతిపాదనలు పంపాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వ్యవసాయానికి సంబంధించిన తయారు చేసుకున్న టువంటి వ్యవసాయ పనిముట్లని ప్రమోట్ చేయడానికి ఇంటింటా ఇన్నోవేటర్‌కు ప్రతిపాదనలు పంపాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. సోమవారం వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఇంటింటా ఇన్నివేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ, మండల వ్యవసాయ అధికారులు రైతులకు ప్రజలు తెలియజేసి వాళ్లలో ఉన్నటువంటి ఆలోచనలను పంపాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకై జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఆవిష్కరణ సమన్వయ కర్త జాడి నరేందర్ 9440411878 తెలంగాణ స్టేట్ ఇనోవేషన్ సెల్‌నకు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాడి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాభై శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

**-పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్**

*చిట్యాల, జూలై 22, ప్రభాతవార్త*



యాభై శాతం ఫిట్‌మెంట్‌తో ఉపాధ్యాయ, ఉద్యోగులందరికి పిఆర్‌సిని ప్రకటించాలని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలో ఆయన పర్యటించి పిఆర్‌టియు క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేశారు. గత 52 సంవత్సరాలుగా ఉపాధ్యాయులందరికి సంగం ఎన్నో సేవలను అందించి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. 2003 డిఎస్సి వారికి తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ వర్తింపచేయాలని, అలాగే 2004 తర్వాత నియామకమైన ప్రతి ఒక్క ఉద్యోగికి పాత పెన్షన్ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను, 5 డిఎల్‌లను మంజూరు చేసి ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు. 40 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యాశాఖకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు మంజూరు చేసి కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామ్ నారాయణ, గోవింద సత్యనారాయణ, కూచిపల్లి శ్రీనివాస్, నాయకులు సుదరం సాంబమూర్తి, లింగమూర్తి శ్రీనివాస్, జి.కృష్ణ, రహీం, పాషా, వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటపై రైతులకు అవగాహన

*మొగుళ్ళపల్లి, జూలై 22, ప్రభాతవార్త*



మండలంలోని రంగపురం గ్రామంలో వరంగల్ కృషీ విజ్ఞాన్ కేంద్రం, కృషీ జాగరణ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం మిర్చి పంట సాగులో చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలు, తదితర అంశాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిలుగా కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రాజన్న, భూపాలపల్లి వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దిగుబడిపైన కాకుండా నాణ్యత ప్రమాణాల పైన కూడా అవగాహన కల్గి ఉండాలని వీటికోసం సోలార్ డ్రైర్స్ వాడి ఎండ పెట్టాలని దీని వలన విదేశాలకు మిర్చి పంటను ఎగుమతి చేయవచ్చునని తెలియజేశారు. రైతులందరూ సామూహిక సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని, కలుపు మొక్కలు లేకుండా చేయాలన్నారు. రైతులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసుకొని మిర్చి పంట నుండి లాబాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి. సుందర్ రెడ్డి, కృషి జాగరణ రీజినల్ మేనేజర్ మహాంతి, అధికారులు, మిరప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో పారిశుధ్య పనులు

*మహాముత్తారం, జూలై 22, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల అంజనేయపల్లిలోని పాఠశాల గ్రౌండ్ లోపల గడ్డి మందును గ్రామ పంచాయతీ సిబ్బంది పిచికారి చేశారు. అదేవిధంగా పాఠశాల వద్ద నుండి కొర్ర గరీబ ఇంటి వద్దకు సైడ్ డ్రైనేజీలు తీపించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీతో పండగల వ్యవసాయం

**-సొసైటీ పరిధిలో లక్ష లోపు 72 లక్షలు జమ**

**-సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హర్‌రావు, జూలై 22, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో లక్షలు రుణాలు తీసుకున్న 130 మంది రైతుల ఖాతాల్లో 72 లక్షలు ప్రభుత్వం ద్వారా జమ చేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న ప్రస్తుత తరుణంలో రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ కావడంతో రైతులు ఆనందంతో వ్యవసాయాన్ని పండుగలా చేసుకోవడం జరుగుతుందని ఎన్నికలలో ఇచ్చిన హామీకి కట్టుబడి లక్షలోపు ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటీ మరియు పారిశ్రామిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలయజేశారు. అదేవిధంగా రుణమాఫీకి అర్హత ఉండి కటీఫ్ తేది తర్వాత వివిధ కారణాల వలన వారి యొక్క ఋణ ఖాతా లో డబ్బులు చెల్లించి క్లోజ్ చేసిన నలుగురు రైతులక తిరిగి రుణమాఫీ అమౌంట్ ప్రభుత్వం నుండి జమ కావడంతో వారికి చైర్మన్ చేతుల మీదుగా 1,46,269 రూపా యల చెక్కులను అందజేయడం జరిగింది. సొసైటీ సీఈఓ సంతోష్ కుమార్ మరియు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

*మొగుళ్ళపల్లి, జూలై 22, ప్రభాతవార్త*



వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వలన వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని మండల వైద్యాధికారి పి.నాగరాణి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని కోర్కిషాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్స్‌పాల్ బి.శైలజ, వైఎస్ ప్రిన్స్‌పాల్ సుధీర్ రెడ్డి, సి.హెచ్.ఓ ఆర్. వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, కీర్తి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానిన పరామర్శించిన మిట్టపల్లి మిత్ర మండలి

*చిట్యాల, జూలై 22, ప్రభాతవార్త*



మండలంలో చల్లగరిగ గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత శ్రవణ్ కుమార్ తండ్రి పోతుగంటి వీరేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పరమార్శించి, ఓదార్చారు.అనంతరం రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు మాసు రమేష్, పుల్ల శైలేందర్, కళ్యాణ్, గురుగంట్ల కిరణ్, రాయిని శ్రీకాంత్, ఉప్పుల కిరణ్, శశి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో తగు చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ వర్ష ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాలలో తగిన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హన్మకొండ కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ జిల్లాలో వర్షా ప్రభావం, ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భారీ వర్షాలు వరద ఉధృతి కారణంగా చెరువులు, కుంటలు నిండాయని, సాగునీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయకట్టు కింద పొలాలకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు కట్టలు తాగే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల వంతెనలు ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య



నిర్వాహణ ఎప్పటికప్పుడు జరగాలని డిపివో లక్ష్మీరమాకాంత్‌ను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపివోకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఎవరు ఉండకూడదని, శిథిల భవనాల్లో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు, వారి బంధువుల ఇళ్లకు వెళ్లే విధంగా చర్యలు చేట్టాలన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్యులు సిబ్బంది 24గంటల పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర బాధితులు ఉన్నట్లయితే వారికి వైద్య సేవలను అందించే విధంగా ఆశాలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సాగునీటిపారుదల, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖల అధికారుల సిబ్బంది 24గంటల పాటు వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖల అధికారులు సిబ్బంది 24గంటల పాటు విధుల్లో అప్రత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.




## చైతన్య డీమ్డ్ టుబి యూనివర్సిటీలో దీప్తి పొరెడ్డికి డాక్టరేట్

*హన్మకొండజిల్లాబ్యూరో -ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టుబి యూనివర్సిటీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు దీప్తి పొరెడ్డికి విశ్వవిద్యాలయ కులపతి డా.సి.హెచ్.వి పురుషోత్తమ్‌రెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ దీప్తి పొరెడ్డి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ ఆన్ ఎంప్లాయి అట్రిషన్ ఇన్ ఐటి ఇండస్ట్రీ- ఎ సెలెక్ట్ స్టడీ అనే అంశంపై ప్రొ.యమ్.సాంబయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పలువురు భోదనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, డా దీప్తీపొరెడ్డిని అభినందించారు. దిప్తిరెడ్డి ప్రస్తుతం వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, బొల్లికుంట, వరంగల్‌లో ఎంబిఎ డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

# టిజిఎస్ఆర్టిసి కరీంనగర్ జోన్ సెక్యూరిటీ విభాగం ప్రమోషన్లలో "మోషన్"

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

టిజిఎస్ఆర్టీసి కరీంనగర్ జోన్ సెక్యూరిటీ విభాగంలో అనేక సంవత్సరాల నుండి ప్రమోషన్లు లేక సెక్యూరిటీ సిబ్బంది నిరుత్సాహంతో తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ జోన్‌లో వరంగల్ ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, నిజాంబాద్, రిజియన్లు ఉన్నాయి. హైదరాబాద్ జోన్‌లో పనిచేసే సెక్యూరిటీ విభాగానికి ప్రమోషన్లు తొందరంగా వస్తూ కరీంనగర్ జోన్‌లో మాత్రం ప్రమోషన్లు ఆలస్యం అవుతున్నాయని అలాగే ప్రమోషన్లలో హైదరాబాద్ జోన్‌కి కరీంనగర్ జోన్‌కి చాలా వ్యత్యాసాలు ఉన్నాయని సెక్యూరిటీ విభాగం వారి స్పందన. ఈ జోన్లో ఒక్కొక్క డిపోలో 100 బస్సులు దాటిన వాటికే ఎస్ఎస్ఐ పోస్టులు అనే నిబంధనలు ఉన్నాయి. అయితే అసలు విషయం ఏమిటంటే ఆ నిబంధనలో అద్దె బస్సులను ప్రమాణికంగా తీసుకోకుండా కేవలం ఆర్టీసి బస్సులను మాత్రమే ప్రామాణికంగా చేసుకొని 100 బస్సులు దాటిన డిపోలలోనే ఎస్ఎస్ఐ పోస్ట్ అనే నిబంధన అమలు చేస్తున్నారు.కానీ అసలు పని అంతా అద్దె బస్సులదే. అద్దె బస్సుల అవుట్ గోయింగ్ ఇన్కమింగ్, వటికి సంబంధించిన ఆయిల్ టాప్ ఎంత డీజిల్ డిపోలో పోసుకున్నది వాటి వివరాలు, సీవోకి వెళ్ళొచ్చినప్పుడల్లా చెక్ చేయటం, బస్సులలో టైర్లు, టైర్స్ ఉన్నాయా



లేవా అని చెక్‌చేయడం అలాగే హెయిర్ బస్ డ్రైవర్లను బ్రీత్ అనలైజ్ ద్వారా చెక్ చేయడం, వారి లైసెన్స్‌లను చెక్ చేయటం, 45 సంవత్సరాలు దాటిన ప్రతి హైర్ బస్సు డ్రైవర్‌కు మెడికల్ అయిందా లేదా అని చెక్ చేయటంతో పాటు ఆర్టీసి బస్సుల కటే అద్దె బస్సుల సమాచార పనితో క్షణం తీరిక లేక సెక్యూరిటీ భాగం పనిచేస్తుంది. ఇట్టి పని వల్ల ఆర్టీసి బస్సులు, డిపోల సెక్యూరిటీ కంటే అద్దె బస్సుల పని ఎక్కువై ఒక క్లర్క్ చేయాల్సిన పని కంటే ఎక్కువగా సెక్యూరిటీ విభాగం పనిచేస్తుంది. సమాచారం మొత్తం ఈ సెక్యూరిటీ విభాగమే చూస్తుందని అద్దె బస్సులకు సంబంధించి తమ సెక్యూరిటీ బుక్కులలో రాత పూతలు ఉంటాయని ఆర్టీసి బస్సుల కంటే అద్దె బస్సుల పని ఎక్కువగా ఉంది అనేది వాస్తవం . కాబట్టి అద్దె బస్సులను కూడా పరిగణలోకి తీసుకొని జోన్ మొత్తంలో ఉన్న డిపోలలో ఆర్టీసి మరియు అద్దె బస్సులు కలిపి 100 దాటిన డిపోలన్నిట్లో ఎస్ఎస్ఐ పోస్టులు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇట్టి విషయమే సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున ప్రభుత్వానికి మేనేజ్మెంట్ అనేక విజ్ఞప్తులు చేసిన ఎటువంటి ఫలితం లేదని, దాని పర్యవసానంగా ప్రమోషన్లలో పూర్తిగా వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిక్రూట్మెంట్లో ఒకే బ్యాచ్‌కి చెందిన సెక్యూరిటీ సిబ్బంది హైదరాబాద్ జోన్లో సెక్యూరిటీ ఎస్సైలుగా పనిచేస్తుంటే అదే బ్యాచ్‌కి చెందిన వారు మాత్రం ఈ జోన్‌లో ప్రమోషన్లు రాక హెడ్ కానిస్టేబుల్స్‌గా వందలాది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జోన్ జోన్‌కి ఈ విధమైన వ్యత్యాసంతో కరీంనగర్ జోన్ సెక్యూరిటీ సిబ్బంది నిరుత్సాహంతో ఉన్నారు. ప్రొమోషన్ల వారిగా చూసుకుంటే కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్, ఎన్ఎస్ఎస్ఐ, ఎస్ఎస్ఐ ఎస్ఐలుగా ప్రమోషన్ల విధానం ఉంది. ఈ జోన్‌లో 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారు కూడా ప్రమోషన్లు రాక ఇంకా హెడ్ కానిస్టేబుల్‌గా ఉన్న వారు కూడా వందలాది మంది ఉన్నారు. తక్షణమే ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం మేనేజ్మెంట్ స్పందించి పై సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని జోన్ జోన్‌కున్న వ్యత్యాసాల పట్ల ఆలోచించి కరీంనగర్ జోన్‌లో పనిచేసే వారికి ప్రమోషన్లలో జరిగిన జాప్యాన్ని, నష్టాన్ని నివారించి వెంటనే వారికి ప్రమోషన్లు కల్పించి కరీంనగర్ జోన్ సెక్యూరిటీ విభాగంలో ఉద్యోగులలో వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని కోరుతున్నారు.

## దెబ్బతిన్న కాజ్‌వేను పరిశీలించిన కలెక్టర్

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



వర్షాల కారణంగా దెబ్బతిన్న హన్మకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ శివారు నిర్మాణంలో రోడ్డు, అదేవిధంగా పరకాల శివారులో ఉన్న చలివాగు వంతెనను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. కంఠాత్మకూర్ వద్ద ఉన్న వాగులో నుండి వరద ఉధృతంగా పోతుండడంతో దెబ్బతిన్న కాజ్వేను కలెక్టర్ సందర్శించి అక్కడి వంతెన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆర్అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం గురించి, అక్కడి పంటలకు సంబంధించిన వివరాలను స్థానిక రైతులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులను సూచించారు. రహదారిపై నిర్మిస్తున్న వంతెనతో ఆ మార్గంలో రాకపోకలు లేకుండా బోర్డులను ఏర్పాటు చేయాలని అక్కడి సిబ్బందిని కాపలగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పరకాల ఆర్డీవో డా.కె.నారాయణ, నడికూడ పరకాల తహసీల్దార్లు నాగరాజు, భాస్కర్, పరకాల పురపాలక కమీషనర్ నరసింహ, ఎంపిడివో శ్రీనివాస్, ఆర్అండ్‌బి డీఈ ఎండి గౌడ్, ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహానగరానికి మరో మణిహారం భద్రకాళి బండ్

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్, హన్మకొండ కాజీపేట నగరాలకు మణిహారంగా ఉన్న భద్రకాళి బండ అభివృద్ధి పనులు శరవేగంగా జరపాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను జరుగుతున్న మరమ్మత్తులను పరిశీలించారు. బండ్ నిర్మాణంలో ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా చూడాలని సూచించారు. పోతననగర్ భద్రకాళి చెరువు చివరకు ఉన్న గుడి వెడల్పు మరమ్మత్తులను పరిశీలించారు. మత్తడి ప్రదేశాల్లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.

# ఎమ్మెల్యే కే ఆర్.నాగరాజుకు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 22, ప్రభాతవార్త :*

వర్ధన్నపేట శాసనసభసభ్యులు కె.ఆర్.నాగరాజును హనుమకొండలోని ఆయన నివాసంలో తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే విధంగా కృషి చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 2023లో తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంలో హనుమకొండలో జరిగిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని టిపిసిసి అధ్యక్ష హోదాలో 13



సెప్టెంబర్ 2023న సిఎం రేవంత్ రెడ్డి సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెల రోజుల్లో మీ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీని ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయడంతో పాటు దీక్ష శిబిరాన్ని సందర్శించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి హన్మకొండ జిల్లా ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్ రెడ్డితో పాటు తమరు ఉన్నారని గుర్తు చేస్తూ తమ ఉద్యోగాన్ని క్రమబద్దీకరించాలని విన్నవించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ జరిగే విధంగా, చర్యలు తీసుకునే విధంగా రిప్రసెంట్ చెయ్యాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే నాగరాజు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచెర్ల శ్రీనివాస్, ఐనవోలు కెజిబివి స్టాఫ్ పిఈటి జయశ్రీ, శోభారాణి, సుమలత, సిఆర్టి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఆ ఆరుగురు నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులే
ప్రైవేటు పాఠశాలకు ధీటుగా వెంకటాపూర్ పాఠశాల
మండలంలోనే టాప్ స్టైన్త్ ఉన్న పాఠశాలగా తీర్చిదిద్దారు
స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. రాధిక
కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ.సర్వర్ అహ్మద్
అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత జనగాం బాబురావు



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పన్నెండేళ్ల విధులు నిర్వర్తించి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు 12 సంవత్సరాలు అంకిత భావంతో విధులు నిర్వర్తించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులకు వర్క్ షీట్స్ ఇచ్చి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దారు. సుమారు 120 మంది విద్యార్థులు 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు బోధన చేశారు. ప్రతీ ఏటా ఐదవ తరగతి పూర్తి చేసిన సుమారు 30 మందికి పైగానే విద్యార్థులను జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 6 వ తరగతికి పంపించడంతో హైస్కూల్‌లో కూడా సుమారు 200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. హైస్కూల్, ప్రైమరీ పాఠశాలల విద్యార్థులతో స్కూల్ క్యాంపస్ కళకళ లాడుతుంది. బదిలీలకు ముందు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఒడెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, కొంపల్లి జమున, పోలు లావణ్యలు, ఎస్ఎంసీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీలు, గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, డీఈఓ, ఎంఈఓల సహకారంతో ప్రతీ ఏటా బడిబాట కార్యక్రమంలో ఇంటింటా తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదుకు కృషి చేశారు. పాఠశాలకు వచ్చిన విద్యారులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషి చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన బదిలీల్లో నూనె ప్రవీణ, కొంపల్లి జమునలు పదోన్నతి పొంది మంగపేట, గుర్రేవులకు బదిలీ అయ్యారు. పెండ్యాల సలేంద్రం, ఒడెల వేణు గోపాల్ లు ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేట కు బదిలీపై వెళ్లగా నలుగురు ఉపాధ్యాయుల స్థానంలో మరో నలుగురు ఉపాధ్యాయులు, ఎల్ఎఫ్ఎల్ హెచ్.ఎం రవీందర్ లు పాఠశాలకు వచ్చారు. కాగా ప్రస్తుతం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల గొండ రవీందర్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, ఎన్నం స్రవంతి, కె. స్వప్న, చెన్నకేశవ రావు, వేల్పుల రమేష్ విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య మండలం లోనే అధికంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి, నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలు, బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, జనగాం బాబురావు మాట్లాడుతూ ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులు ఎక్కువ శాతం నమోదు అయ్యారని తెలిపారు. వెంకటాపూర్ మండలంతో పాటు జిల్లాలోనే పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, అంబేద్కర్, కిరణ్, సంధ్యా రాణి, మహేష్, రికార్డు అసిస్టెంట్ సత్యం, ఐఆర్పీలు గంగాధర్, సుకన్య, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పార్లమెంట్ సమావేశాల్లో ట్రైబల్

యూనివర్సిటీకి నిధులు కేటాయించాలి
జిల్లా సాధన సమితి అధ్యక్షులు బిక్షపతి గౌడ్



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** నేటి నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో గిరిజన యూనివర్సిటీకీ నిధులు కేటాయించాలని ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గిరిజన యూనివర్సిటీకి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించాలని ఆయన తెలిపారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దృష్టి సారించి గిరిజన యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉన్నత చదువులు ఆదివాసీ విద్యార్థులు చదవాలంటే ములుగు గట్టమ్మ వద్ద గిరిజన యూనివర్సిటీ పనులు వెంటనే ప్రారంభించాలని బిక్షపతి గౌడ్ తెలిపారు.

## ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి మృతిపై సంతాపసభ

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీకాం తెలుగుమీడియం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి భూక్య శివలాల్ శనివారం రాత్రి మృతిచెందడంపై కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి కళాశాల ఆవరణలో సంతాపసభ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గార్లలోని పూసల తండాకు చెందిన పేద విద్యార్థి భూక్య శివలాల్ అనారోగ్య కారణంగా మృతిచెందడం చాలా బాధాకరమని, అతని కుటుంబానికి కళాశాల తరుపున సంతాపం తెలుపుతున్నామన్నారు. అనంతరం కళశాలలోని తోటి విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ



వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయుటకు ముందుకు రావడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్‌బాబు,విభాగ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం ఒకరికి ప్రాణదానం

ములుగు ఎంపీడీఓ ఆర్. రామక్రిష్ణ



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** జూలై 26 న కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ సారథ్యంలో ములుగు ఎంపీడీఓ కార్యా లయం మీటింగ్ హాలులో రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ములుగు ఎంపీడీఓ ఆర్. రామక్రిష్ణ తెలిపారు. రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో తలా సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పిల్లల కోసం నిర్వహించబడుతున్న రక్తదానం శిబిరానికి 18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇట్టి రక్తదాన శిబిరంలో ములుగు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొని రక్తదానం చేయవచ్చునని ఆయన తెలిపారు.

## బీసీ డిక్లరేషన్‌పై వినతి అందచేత

*తరిగొప్పుల, జూలై 22 ప్రభాతవార్త :*



రాష్ట్ర ఓబీసీ మోర్చ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు కావటి రాజు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాసీంకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ సోమవారం మెమోరాండం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలసభలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని, బీసీ డిక్లరేషన్‌పై చర్యలు తీసుకోవాలని లేనిచో లక్షలమంది బీసీలతో కలిసి కలెక్టరేట్లను ముట్టడిస్తామని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రామ్‌నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు జీల సతీష్‌యాదవ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, బీజెవైఎం మండల ఉపాధ్యక్షుడు పెద్దబోయిన రాజు, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ కావాలి

*జనగామ టౌన్, జూలై 22 ప్రభాతవార్త :*



చదువుతో నిమిత్తం లేకుండా తమ ఆలోచనలకు పదునుపెట్టి నూతన ఆవిష్కర్తలు కావాలని జిల్లా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ కళ్యాణి కోరారు. సోమవారం జనగామలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్నో వేటర్ కార్యక్రమాలకు చదువుకు వయసుకు సంబంధం లేదని, సరికొత్త ఆలోచనలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతీ ఒక్కరిలోసృజనాత్మకత నిగూఢంగా దాగి ఉంటుందని దానిని వెలికి తీసేందుకే ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాలు రూపొందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇన్నోవేటర్ కార్యక్రమాలను అద్భుతంగా చేపట్టిన వారిని గుర్తించి ఆగస్టు 15వ తేదీన అభినందించడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుడి ప్రాణాలు కాపాడిన మల్క రమేష్

*వెంకటాపూర్, జూలై 22, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి దర్శనం నిమిత్తం ఓ భక్తుడు రాగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే ఉన్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు మల్క రమేష్ స్పందించిన తన కారులో ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తన కారులో తరలించారు. వైద్యులు సకాలంలో వైద్యం చేయడంతో భక్తుడు ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ఈ సందర్భంగా మల్క రమేష్ సేవా గుణాన్ని పలువురు అభినందించారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి: సీపీఐ

-ఈనెల 26న మహాధర్నా

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చాలని సీపీఐ కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సోమవారం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలతో పాటు పక్కా ఇల్లు నిర్మించాలని, గత ప్రభుత్వంలో మీసేవ ద్వారా బడుగు బలహీన వర్గ పేదలు దరఖాస్తు చేసుకున్నారి, దరఖాస్తులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను



నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముందు వేలాది మందితో మహాధర్నా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉటుకూరి రాములు, కర్రే లక్ష్మణ్, మంచాల రమాదేవి, తిరుపతి, ఆదరి రమేష్, కిషన్, మార్పు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# దోమలు లేని మండలంగా ఉండాలి

-ఎంపీడీవో ఎన్.విజయకుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఎన్.విజయ్‌కుమార్ స్పెషల్ ఆఫీసర్(ఎంపీడీవో) ఆధ్వర్యంలో దోమల నివారణ స్ప్రేను గ్రామపంచాయతీ సిబ్బందిచే స్ప్రే చేయించి ఈ సందర్భంగా మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. మండల కేంద్రములోనే కాకుండా వివిధ గ్రామాలలో పర్యవేక్షణ చేసి దోమల నివారణకు అరికట్టే పనిలో ఉన్నట్లు వారు తెలిపారు. దోమలు లేని గ్రామాలుగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. దోమల నివారణకై పర్యవేక్షణ చేసి స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న నీటి గుంతలను ఆరోగ్య సిబ్బందిచే గ్రామపంచాయతీ సిబ్బందిచే పూడిపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్, ఎంపీడీఓ రవి, గ్రామ కార్యదర్శి తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి వ్యక్తి మృతి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కొత్త పల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి రమేష్(52) హసన్ పర్తి శివారులో ఉన్న ఎస్సార్ కాలేజీలో సెక్యూరిటీ గార్డ్ విధులు నిర్వహించి స్వంత ద్విచక్ర వాహనంపై వస్తుండగా కొత్తపల్లి శివారు వద్ద ప్రధాన రహదారిపై వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఎడమవైపుకు తీవ్ర గాయాలు అయ్యి మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# జంతుశాస్త్ర విభాగంలో లక్ష్మీకి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :



కేయూ జంతుశాస్త్ర విభాగ పరిశోధకురాలు లక్ష్మీ మెరుగు కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ లక్ష్మీ మెరుగు సీజనల్ అబున్డెన్స్ ఆఫ్ సాయిల్ ఇన్‌హాబిటింగ్ ఆర్థ్రోపోడ్స్ ఇన్ ఫారెస్ట్ అండ్ ఆగ్రో ఏకోసిస్టమ్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఈసం నారాయణ పర్యవేక్షణలో పూర్తిచేవారు. నర్సంపేటకు చెందిన డాక్టర్ లక్ష్మీ ని పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# నాల్గవ డివిజన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:



భారీ వర్షాల నేపథ్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం నాలుగవ డివిజన్ అక్షరకాలనీ, లోటస్ కాలనీ, జ్యోతిబస్సు నగర్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానికంగా అభివృద్ధి కావలసిన పనులు, పేరుకుపోయినటువంటి చెత్తాచెదారం పట్ల తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని తెలియేయడంతో వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని విన్నవించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లోటస్ కాలనీ అక్షయకాలనీలకు వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పూర్తి స్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు. అభివృద్ధి పరమైన సమస్యలు ఎన్ని ఉన్నా కూడా మళ్లీ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయిలో అమలు చేసి మళ్లీ వస్తానని ప్రజలు హామి ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా నగరంలో ఉన్నటువంటి సమస్యల పట్ల క్షేత్ర స్థాయిలో నివేదికలు అందించాలని అధికారులను కోరారు. టాటా రూమ్ నుంచి జ్యోతిబసు కాలనీ మీదుగా ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థా అస్తవ్యస్తంగా ఉన్న తరుణంలో తక్షణమే మున్సిపల్ అదికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివారణ చర్యలు యుద్ధ ప్రతిపాదికన చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల బెడద కుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జ్యోతిబసు కాలనీ అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం 15లక్షల ఎస్‌డీఎఫ్ నిదులను మంజూరు చేశారు. పెద్దమ్మగడ్డ పరిసర ప్రాంతాల్లో నగర మేయర్‌తో కలిసి వర్షాల ద్వారా వచ్చే వరద ఉధృతిని పరిశీలించారు. పెద్దమ్మగడ్డ పాలం ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణ మరమ్మత్తు కోసం తక్షణమే 15లక్షల నిధులను మంజూరు చేశారు.

# ప్రజల సమస్యలపై దృష్టిపెట్టాలి: అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి



హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవార నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, డీఆర్వో వై.వి.గణేష్ హనుమకొండ ఆర్డీవో వెంకటేష్‌లు స్వీకరించారు. ప్రజలనుండి వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పరిష్కరించాలని వారు సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెంఇన వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 142 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటినిల్వతో ఇబ్బందిపడుతున్న కాలనీవాసులు

చిల్పూరు, జూలై 22 ప్రభాతవార్త :



చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని 10వ వార్డులో నడీరోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని, స్కూల్ పిల్లలు, పెద్దలకు చాలా ఇబ్బంది కి గురవుతున్నామని కాలనీ వాసులు వ్యక్తంచేస్తున్నారు. కాగా, వర్షాకాలం కావడంతో నీటినిల్వ వల్ల దోమలు, ఈగలు వ్యాప్తించడమే కాకుండా దుర్గంధం వెదజల్లుతుందని కాలనీ వాసులు మాలోతు స్వామి, శ్రీరాములు, జులమ్మ, దశ, కిషన్ తదితరులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుపై నీటిని నిల్వకుండా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# హై టెన్షన్ వైర్లతో.. ప్రజల హైటెక్షన్..!

బచ్చన్నపేట, జూలై 22 ప్రభాతవార్త :






ఇండ్లపై హై టెన్షన్ వైర్లతో గోపాల్‌నగర్ ప్రజలు హై టెక్షన్ కు గురవుతున్నామని వాపోతున్నారు. గోపాల్‌నగర్ గ్రామంలో హైటెన్షన్ వైర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలని ప్రభుత్వానికి స్థానికులు విజ్ఞప్తిచేశారు. హైటెన్షన్ వైర్లు తమ ఇళ్లపై నుంచి పోతున్నాయని, రక్షణ లేని కరెంటుస్తంభాలు తమ ఇంటి ఆవరణలో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో నని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. గత 8సంవత్సరాలుగా వర్షాకాలం వచ్చిందంటే తమ ఇండ్లలో విద్యుత్ తీగలు, పరికరాలు పూర్తిగా ఖాళిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.

# భాజపా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మోమోరాండం

రఘునాథపల్లి, జూలై 22 :



ఓబీసీ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రఘునాథపల్లి మండల ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారంలో చేసిన కామారెడ్డి ఓబీసీ డిక్లరేసన్ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలు డిక్లేర్ చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్, బీజెవైఎం మండల అధ్యక్షులు బొల్లరాజ్‌కుమార్, ద్యావర రాజు, మల్కపురం శ్రీకాంత్, పొన్నాల ఆంజనేయులు, కట్టరాజేష్ పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెరువులు, కుంటలపై నిరంతరం నిఘా ఉంచాలి...**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-వర్షాల ప్రభావం వల్ల జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సోమవారం ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేత కలిసి వర్షాల ప్రభావం వల్ల జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి సమస్యలైనా ఎదురుకోవడానికి



జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని అన్ని మండలాలలో అధికారులు అత్యవసర సేవలను అందించడానికి అందుబాటులో ఉన్నారని అన్నారు. గత నాలు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, ఉదృతంగా ప్రవహిస్తున్నాయని, కాళేశ్వరం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులలో అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకి వదులుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో చెరువులు కుంటలు నిండి కొన్ని చోట్ల మత్తడి పోస్తున్నాయని చెరువుల వద్ద నిరంతర పటిష్ఠ నిఘా ఉంచాలని తెలిపారు. చెరవుల నీటి మట్టం, కట్ట పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తే ఇరిగేషన్ అధికారులు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ విభాగాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మండలాలలో తహసీల్దార్లు వర్షం కారణంగా కూలిపోయిన ఇళ్ల, ఇసుక మేటలు వేసిన పంట పొలాల వివరాలు నివేదిక అందజేయాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్య పనులు చేపట్టి గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షానికి వంగిన, విరిగిపోయిన



విద్యుత్ స్థంబాలను గుర్తించి వెంటనే మార్పే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితిలో ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లు 9030632608, 18004251123కు కాల్ చేయాలని అన్నారు.

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...**

చెరువులు, కుంటలు పరిరక్షణకు ఇరిగేషన్ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నియోజకవర్గంలో జరిగిన పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం నియోజక వర్గంలో 124 చెరువులు తెగి వరదలు సంభవించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లిందని, 28 కోట్లతో 124 చెరువుల మరమ్మత్తును దృష్టిలో ఉంచుకొని మోరంచపల్లి వాగు వెంబడి చెట్లు తొలగించాలని జన్ కో అధికారులను ఆదేశించమని తెలిపారు. మోరంచ వాగు ప్రవాహం అధికంగా ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలని గ్రామాలలో తెగిపోయిన రోడ్లు, కల్వర్టులకు యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రవాణా సేవలు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రజలు బయటకు రాకుడదని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. చెరువుల మత్తళ్లకు ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తే తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు.

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ....**

జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో, లో లెవల్ వంతెనల వద్ద ప్రమారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాలలో సిబ్బందిని నియమించి పటిష్ఠ పహారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నిత్యం గస్తీ తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అత్యవసర సమయాలలో 100 నంబర్లకు ఫోన్ చేస్తే తగు చర్యలు చేపడతామని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఉపయోగపడే వాటర్ బోట్, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉంచామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఒ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదగిరి, బిట్లా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న వంతెనలు రోడ్లను పరిశీలించిన కలెక్టర్

పరకాల, జూలై 22, ప్రభాతవార్త

వర్షాల కారణంగా దెబ్బతిన్న హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ శివారులో నిర్మాణంలో రోడ్డు, పరకాల శివారులో ఉన్న చలివాగు వంతెనను హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. కంఠాత్మకూర్ వద్ద ఉన్న వాగులో నుండి వరద ఉధృతంగా పోతుండడంతో దెబ్బతిన్న కాజ్వేను కలెక్టర్ సందర్శించి అక్కడి వంతెన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆర్అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం గురించి అక్కడి పంటలకు సంబంధించిన వివరాలను స్థానిక రైతులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులను సూచించారు. రహదారిపై నిర్మిస్తున్న వంతెనతో ఆ మార్గంలో రాకపోకలు లేకుండా బోర్డులను ఏర్పాటు చేయాలని, అక్కడ సిబ్బందిని కాపలాగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పరకాల శివారులోని చలివాగు వంతెన వర్షాల కారణంగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించి మరమ్మత్తు పనులు చేపడుతున్న జాతీయ రహదారుల శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. సాయంత్రంలోగా మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఎన్‌హెచ్ డీఈ కిరణ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పనులను



త్వరి తగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పురపాలక గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పరకాల ఆర్డీవో డా.కే.నారాయణ, నడికూడ, పరకాల తహసీల్దార్లు నాగరాజు, భాస్కర్, పరకాల పురపాలక కమీషనర్ నరసింహ, ఎంపిడివో శ్రీనివాస్, ఆర్అండ్‌బి డిఈ ఎండిగౌడ్, ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక వైద్యశాలను సందర్శించిన మంత్రి సీతక్క

ఏటూర్‌నాగారం, జూలై 22, ప్రభాతవార్త:

స్త్రీ,శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మాత్యులు దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.తో కలిసి ఆమె మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను సోమవారం సందర్శించారు. ఎగువున ఎడతెరపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాజేడు,వెంకటాపురం మండలాల నుండి ముందస్తు జాగ్రత్తగా గర్భిణీ స్త్రీలను సామాజిక వైద్యశాలకు తరలించి ఐసియు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లలో వైద్య సేవలందించడం జరు గుతుంది. ఈ గర్భిణీ స్త్రీలను మంత్రి సీతక్క పరామర్శించి వారికి అందు తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసు



కున్నారు. వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆమె బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.

## ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచ కుండా సత్వరంగా పరిష్కరించాలని జయ శంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 16 ఫిర్యాదులను ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘీక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## రాళ్లవాగును పరిశీలించిన మంత్రి డా. సీతక్క

ములుగు, జూలై 22, ప్రభాతవార్త



ములుగు జిల్లా బండారు పల్లి సమీపంలో ప్రధాన రహదారిపై వరద నీటికి తెగిపోయిన రాళ్లవాగు బ్రిడ్జి బైపాస్ రోడ్డును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెంట ములుగు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ములుగు ఆర్ అండ్ బి డీఈ రఘువీర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ రవి, తదితరులు ఉన్నారు.

## డా.అప్పయ్య వైద్య బృందాన్ని సన్మానించిన మంత్రి సీతక్క

ములుగు, జూలై 22, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్యతో పాటు వైద్య బృందాన్ని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ములుగు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 16 వ తేదీన. అంతకు ముందు 10 వ తేదీన ఒక నెలలోనే రెండు పర్యాయాలు సుదూర ప్రాంతమైన పెనుగోలు గ్రామానికి వాగులు, వంకలు, గుట్టలు దాటి గిరిజనులకు వైద్య సేవలందించారు. డా. అప్పయ్య ఆధ్వర్యంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. మహేందర్, డా. మధుకర్‌లు, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్, ఎక్స్‌రే టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్ రజని, ప్రసాద్, రమేశ్ లు వెళ్లి వైద్య సేవలు అందించారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుడు దేవునితో సమానమని నానుడిని ములుగు జిల్లా వైద్యశాఖ నిరూపించిందని, దీనికి ప్రభుత్వం సపోర్ట్ ఉంటుందని తెలిపారు. ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలైన ఐలాపూర్, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలంలోని పోచాపూర్, బుల్లెపల్లి, నర్సాపూర్, అల్లిగూడెం, బంధాల మరియు నూగూరు వెంకటాపురం లోని సీతారాంపూర్, ముత్తారం, కలిపాక మరియు ములుగు జిల్లాలో దాదాపు 61 గుత్తి కోయ గూడెంలలో నివసిస్తున్న ప్రజలకు మనస్ఫూర్తితో సేవలందించాల్సిందిగా సీతక్క కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆదివాసీ అధ్యక్షులు మంత్రి రవి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయిని ఉక్కుపాదంతో అణచివేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



*వరంగల్ క్రైమ్, జులై 22, ప్రభాతవార్త :*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయాలు, సేవించడం ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశాన్ని సోమవారం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్‌లో వున్న ప్రధాన కేసులు దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన



కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని, పోలీస్ అధికారులు ప్రస్తుతం అందుబాటలో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు పూర్తి చేయాలని. స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్ష జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని, పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, అపహరణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోదైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకు నేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమా దాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమా దాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనిఖీలు చేపట్టాలని అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యే త్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమా వేశంలో డిసి పిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు ఎస్.ఐలు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో పాటు అందుబాటులో ఉండండి

## అధికారులకు సూచనలు చేసిన మేయర్ గుండు సుధారాణి

## కమిషనర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన





*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త*

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంతో పాటు అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని గ్రేటర్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ నగరం పరిధిలోని పలు ప్రాంతాల్లో జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వర్షాభావ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొవడానికి అధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా 12 మోరీలు, పోతన నగర్, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతాల్లో గల నాలాలు, భద్రకాళి ఆలయానికి వెళ్లే నాలా ప్రవాహ తీరు, కాపువాడ వైపు గల భద్రకాళి మత్తడి, పెద్దమ్మ గడ్డ నాలా, చిన్నవడ్డెపల్లి చెరువు ప్రాంతాల్లో నీటినిల్ల స్థితిగతులను, నీటి ప్రవాహాన్ని కమిషనర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ఎన్ఎన్ నగర్, భట్టుపల్లి ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బొందివాగు మీదుగా భద్రకాళి చెరువులో కలుస్తుననందున ఆ ప్రాంతంలో నాలా విస్తీర్ణం తక్కువగా ఉండడం వల్ల సంతోషిమాత కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, బృందావన్ కాలనీ ప్రాంతాలు మునిగే అవకాశం ఉన్నందున కచ్చా కాలువ ద్వారా నీరు చెరువులోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాపువాడ వైపు గల భద్రకాళి మత్తడి పరిశీలన క్రమంలో ఇక్కడి నుంచి అలంకార్ వైపు నీరు మళ్లే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలు మునగకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముంపు ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలతో పాటు జాగ్రత్తలను మేయర్ అధికారులను సూచించారు. అంతేకాకుండా పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో నాలా వంకరంగా వెళ్తుందని దాని సవరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోతననగర్‌లో పర్యటించిన క్రమంలో చెరువు కట్టకు ఏమైనా దెబ్బతిన్న ప్రాంతాలు ఉంటే తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, వరంగల్ చిన్నవడ్డేపల్లి జలాశయంలో నీటి ప్రవాహ తీరును ఎప్పటికపుడు పరిశీలించి కాలనీలు ముంపు ప్రభావ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకుని చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మేయర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్ డిఇలు రవికుమార్, రవికిరణ్, రంగారావు, ఏఈలు హరికుమార్, కార్తీక్, సతీష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త*

వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి సూచించారు. సోమవారం మున్సి పాలిటి కార్యాలయంలో కమిషనర్ రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల వలన తీసుకోవాల్సిన జాగ్రత్తలను మెడికల్ ఆఫిసర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, శానిటరి ఇన్‌స్పెక్టర్‌రి, జవాన్‌లకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రజలను ఆరోగ్యంగా ఉంచే బాధ్యత కూడా మనమీదనే ఉన్నదని అందరు కలసికట్టుగా పనిచేసి అంటువ్యాదులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాదుల నుండి నుండి ప్రజలను రక్షించాలన్నారు. ఉదయం 9గంటల నుండి సాయ ంత్రం 4గంటల వరకు విధుల్లో ఉండాలన్నారు.



మున్సి పాలిటి సిబ్బంది తప్పనిసరిగా చెత్తాచెదారం లేకుండా కాలువలను శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. ప్రతి జవాన్ వారి పరిధిలోని వార్డు కౌన్సిలర్లు, మెడికల్ సిబ్బంది, ఐకెపి, అంగన్వాడి టీచర్‌లతో కోఆర్డినేషన్ చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ సుధీర్‌కుమార్, ఇంచార్జ్ డియంహెచ్ఎన్‌వో మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, శ్రీనివాస్, రత్నకుమారి, సక్రి, పుష్పలీల, రాజేందర్, రాజేష్, స్వామి, జవాన్లు శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరుప్పుల నూతన ఎస్ఐ

*వరంగల్ క్రైమ్, జులై 22, ప్రభాతవార్త :*




దేవరుప్పుల పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ. గా బాధ్యతలు చేపట్టిన సృజన్ కుమార్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను మర్యాదపూర్వకంగా కలుసు కొని మొక్కను అందజేశారు. నిజా యితీ విధులు నిర్వహిస్తూ ప్రజ లకు సేవలందించాలని పోలీస్ కమి షనర్ నూతన ఎస్.ఐ. కు సూచించారు.

## ఆవేదనలు ఫిర్యాదుల రూపంలో..

### గ్రీవెన్స్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, ప్రభాతవార్త*




నగర ప్రజలు ఆవేదన రూపంలో గ్రీవెన్స్‌కు అందించిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల ఉద్యోగులు కృషి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 91 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కర నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. విభాగాల వారీగా.. ఇంజనీరింగ్ -22, హెల్త్ శానిటేషన్ -07, ప్రాపర్టీ టాక్స్-07, టౌన్ ప్లానింగ్ -55, గా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణాలు ఇవ్వాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*పాలకుర్తి, జూలై 22 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో అర్హులైన రైతులకు రుణాలు ఇవ్వా లని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదే శించారు. మండలంలోని బమ్మెర గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, మండల కేంద్రంలో ఏపీజీవీబీ బ్యాంకులో రైతు రుణమాఫీ ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవాకేంద్రాల పనితీరును సందర్శించి పరిశీలించారు. ముందుగా తొర్రూరు, బమ్మెర గ్రామాలలోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపడుతన్న అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామీణ వికాస బ్యాంకు సందర్శించి బానయంకు అధికారులతో మాట్లాడారు. పంట రుణాల రుణమాఫీ ప్రక్రియను సజావుగా నిర్వ హించాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టరాదని సమ్యలు ఉంటే పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటిని తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సంద ర్శించారు. లబ్ధిదారుల దరఖాస్తులలో పొరపాట్లు సవరించి పథకాలు వర్తించేలా అధికారులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, డీఈవో రాము, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 54 దరఖాస్తులు

**- పరిశీలించి వెంటనే పరిష్కరించాలి**

**- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, జూలై 22 ప్రభాతవార్త :*

ప్రజావాణిలో పలు సమస్యలపై ప్రజల నుంచి 54దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఆర్జీదారుల సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**-తహసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్..:**

ప్రజావాణి అనంతరం జిల్లాలోని తహసీల్దార్లతో కలెక్టర్ రిజ్వాన్‌భాషా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై చర్యలకు ఆదేశించారు. అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన రికార్డులతోపాటు సమర్పించాలని,



రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, అలాగే మిగిలిన ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, సక్సెషన్, మ్యుటేషన్‌కు చెందిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీఓ మొగులప్ప, డీఈవో రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీడబ్ల్యుఓ జయంతి, డీఏఓ వినోద్‌కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..:**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణికి సంబందించిన మిగిలిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్‌కు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని శాఖల కార్యాలయాల్లో పరిశుభ్రతా చర్యలు పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతీరోజు పారిశుధ్య పనులు సరైన విధంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతురుణ మాఫీకి సంబంధించి సంబంధిత బ్యాంకులను అధికారులు సందర్శించి రైతుల రుణాలు, వారి ఖాతాల్లోకి డబ్బులు జమ, వంటి వాటిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతీ బుధవారం అంగన్‌వాడీల తనిఖీ, ప్రతీ గురువారం పాఠవాలల పరిశీలన సరైన విధంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలను కూడా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఎడిట్ ఆప్షన్ ద్వారా తమ వివరాలను లబ్ధిదారులు సరిదిద్దుకోవాలని, అందుకోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటుచేసి అందుబాటులోకి తీసుకొచ్చామని, లబ్ధిదారులు ఈ సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీఓ మొగులప్ప, డీఈవో కె.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీడబ్ల్యుఓ జయంతి, డీఏవో వినోద్‌కుమార్,వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీనాయకుల నిరసన

*జనగామ టౌన్, జూలై 22 ప్రభాతవార్త :*



ఓబీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలుచేయాలని బీజేపీ, ఓబీసీ మోర్చ నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేశారు. బీజేపీ, ఓబీసీ జనగామ మండల అధ్యక్షుడు బిజ్జ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి ఓబీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లాకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. నిరసన కార్యక్రమంలో బీజేపీ జనగామ పట్టణ అధ్యక్షుడు వారణాసి పవన్‌శర్మ, బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దూనూరి మహేష్, జనగామ జిల్లా ఓబీసీ మోర్చ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత

*జనగామ టౌన్, జూలై 22 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని గుంతలమయం కాగా, వాహనదారులలకు ఇబ్బందిగా ఉండేది. ఇది గమనించిన జనగామ ఎస్ఐ తిరుపతి సోమవారం ఆర్ అండ్ సి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి సిమెంట్ కాంక్రీట్ తెప్పించి గుంతలను దగ్గరుండి పూడ్చివేయించారు. ఈకార్యక్రమంలో హోంగార్డు రవీందర్, ఆర్ అండ్ సి కంపెనీకిచెందిన సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

*రఘునాథపల్లి, జూలై 22 ప్రభాతవార్త :*

అన్నదానం మహాదానమని లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షులు కందుల అనిల్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద లయన్స్‌క్లబ్ రఘునాథపల్లి పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత జోన్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ రెండవ కుమారుడైన వినయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉపేందర్ మొదటి నుంచి లయన్స్‌క్లబ్‌లో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేశాడని గుర్తుచేశారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముమ్ముందు ఇలాంటి సేవాకార్యక్రమాలు మరిన్ని చేపట్టనున్నట్లు అనిల్ తెలిపారు. అంతకుముందుగా రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి రాజుగౌడ్, పిండిశంకర్‌రెడ్డి, కూరెల్లి వేదకుమార్, లక్ష్మణ్, కర్నాకర్, కడారి శ్రీనివాస్, రహీంపాషా, చింతకింది అశోక్, బచ్చు శ్రీనివాస్, దుద్దిల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణా నక్షత్ర హోమం

*చిల్పూర్, జూలై 22 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో స్వామివారి కళ్యాణహోమం సోమవారం అత్యంత వైభవంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కన్నుల పండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత ధాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రమేష్, వీరన్న,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏఈ

*జనగామ కలెక్టరేట్, జూలై 22 ప్రభాతవార్త :*

జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాసరావు కరీంనగర్ జిల్లా నుంచి జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరుప్పుల నూతన ఎస్ఐ

*దేవరుప్పుల, జూలై 22 ప్రభాతవార్త :*



దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సృజన్‌కుమార్ సోమవారం వరంగల్‌పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఈసందర్భంగా నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని పోలీస్‌కమిషనర్ నూతన ఎస్ఐ సృజన్‌కుమార్‌కు సూచించారు.

## ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో నిరసన

*పాలకుర్తి, జూలై 22 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేశారు. ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మామిండ్ల వెంకన్న ఆధ్వర్యంలో చేసిన నిరసన ప్రదర్శన అనంతరం ఓబీసీ డిక్లరేషన్ ప్రకటిస్తానని మాట ఇచ్చినటువంటి సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఆ యొక్క హామీని నెరవేర్చాలని ఎమ్మార్వో కార్యాలయ అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు దుంపల సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు కాసోజు సమ్మయ్య, కార్యదర్శి గణగాని రాజు, దళితమోర్చ మండల అధ్యక్షులు కొడిశాల యాదగిరి, ఎస్టీ మోర్చ అధ్యక్షులు లకావత్‌రవి మండల కార్యవర్గ సభ్యులు చల్ల వినయ్, బీజెవెం నాయకులు శ్రవణ్ పాల్గొన్నారు.

## కోమల్ల ప్రధానోపాధ్యాయుడిని బదిలీచేయాలని కలెక్టర్‌కు వినతి

*జనగామ కలెక్టరేట్, జూలై 22 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని కోమల్ల జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు కె.నర్సింహులు మానసిక పరిస్థితి సరిగా లేక విద్యార్థులపట్ల, టీచర్లపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, తక్షణమే ఆయనను బదిలీచేయాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు కోమల్ల గ్రామస్తులు వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో తాటికొండ వెంకటేశ్‌యాదవ్, బందకుమారస్వామి, బొల్లపల్లి కుమారస్వామి, కోమళ్ల గ్రామస్తులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త




రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తెలియజేసిన విషయాలను స్వీకరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా నర్సంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను కాలనీలను మురికి వాడలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, రాజకీయాలకతీతంగా కౌన్సిలర్లు చైర్మన్ అధికారులు పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 365 రోజులు మంచినీటిని అందించడమే నా సంకల్పమని అన్నారు. పట్టణ అభివృద్ధికి 40కోట్ల రూపాయలతో ప్రతి డివిజన్లో కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు టెండర్ పూర్తియిందని తెలియజేశారు. సభ్యులు ఏవైన ఇబ్బందులు ఉంటే కమిషనర్ చైర్‌పర్సన్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపాలిటీలో నిధులు లేకపోయినా నా సొంత నిధులతో అభివృద్ధికి సహకరిస్తానని మరిన్ని నిధులతో పట్టణాభివృద్ధి జరగాని అండర్ డ్రైనేజీ సిస్టం నర్సంపేట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసే సంకల్పంతో కృషి చేస్తున్నానని అన్నారు. పట్టణంలో అదనపు కాంప్లెక్స్‌ల నిర్మాణం చేసి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మహిళా సర్వతో ముఖాభివృద్దికి కృషి చేయాలని అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం 23శాతం సబ్సీడీ ఇస్తుందని అన్నారు. ఈ సమావేశంలో చైర్పర్సన్ గుంటి రజిని, కమిషనర్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాలా కాపాడాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాలా కాపాడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలియజేశారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసి వనమహోత్సవం కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కటింకి రెప్పాలా కాపాడాలని ఈ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వనహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అధికారులు ఇట్టి కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం హైస్కూల్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు తాగునీటి కొరకు ప్యూరిఫైడ్ మిషన్‌తో పాటు బోరు మోటారు తక్షణమే సాంక్షన్ చేయిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా విద్యను అభ్యసించి నర్సంపేటకు జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, కమిషనర్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు, పాఠశాల ఎంఈవో, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ప్రత్యేక అధికారులకు బదిలీలు చేపట్టాలి

నల్లబెల్లి, జులై 22, ప్రభాతవార్త



మండలంలోని కస్తూర్బా గాంధీబాలికల గురుకుల విద్యాలయాల్లో విధులు నిరహిస్తున్న ప్రత్యేకాధికారి బదిలీ చేపట్టాలని కోరుతూ మండలంలోని సబ్‌పోస్టాఫీస్ రిజిష్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారదకు విజ్ఞాపన పత్రాన్ని టీడీవీవీ జిల్లా కార్యదర్శి బాట్టు సాంబయ్య అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు 8 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు ఒక్క చోటనే విధులు నిర్వహిస్తున్నట్లు మినిమం 3 సంవత్సరాలు ఒకచోట పనిచేసిన ప్రత్యేక అధికారులను మరొక చోటుకు బదిలీ చేపట్టాలని, కస్తూర్భాలో చదివిన విద్యార్థిలు పది ఫెయిల్ కావడం బాదాకరమని కలెక్టర్ ఇట్టి విషయాలపై స్పందించి బాలికల వంద శాతం ఉతీర్ణతకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు సన్మానం

నెక్కొండ, జులై 22, ప్రభాతవార్త



మండల ఆఫీసు నుండి బదిలీపై వెళుతున్న సుధాకర్, రఘులను మండల కార్యాలంలో ఎంఆర్వో అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్, ఆర్ఐ, సర్వేర్, ఎంఆర్వో ఆఫీసు సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ, కోశాధికారి పడాల శ్రీలత, సురేదర్, సహాయ కోశాధికారి సంతోష్, సహాయ కార్యదర్శి రమేష్, సీనియర్ డీలర్ వాగ్యానాయక్, అంబాల గోవర్ధన్, వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల ఎగ్జిక్యూటీవ్ బాడీ మెంబర్ జనగాం వెంకట్‌నారాయణ, రాజేష్, రవి, మహేందర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇంటిగోడలు

చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త

మోస్తారు వర్షాలతో మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో ఇంటి గోడలు కూలినట్లు తండావాసులు తెలిపారు. తండాకు చెందిన గుగులోతు యాక, గుగులోతు లాలులకు చెందిన రెండు ఇంటిగోడలు వర్షాలతో పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. మూడు రోజులుగా ఏకదాటిగా కురిసిన వర్షంతో పూర్తిగా నానిపోయాయన్నారు. దీంతో మట్టి గోడలు కూలగా ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదాలు తప్పిందన్నారు. గ్రామ సర్పంచ్ స్పందించి గోడలు కూలి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**దెబ్బతిన్న వ్యవసాయ బావి....**

కాగా చెన్నారావుపేట గ్రామంలోని కోరె రాజేష్‌కు చెందిన వ్యవసాయ బావి వర్షాలతో దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. కురిసిన వర్షాలతో వ్యవసాయ భావి సిమెంట్ ఒడలు కృంగి బావిలో కూరుకుపోయాయన్నారు. దీంతో సుమారు 3లక్షల ఆస్థి నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయారు. వ్యవసాయ బావిమీదనే ఆధారపడి పంటలు సాగుచేసుకునే రైతు బావి దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయాడన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.






**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట ఇంచార్జ్ ఎమ్మార్వో బి. రాజేష్‌కి భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు, గూడూరు సందీప్ బీసీ డిక్లరేషన్‌పై మెమోరండం అందించారు. రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా స్థానిక ఎమ్మార్వోకి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు కింది విషయాలపై హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాలపైన చర్యలు ప్రారంభించకపోతే లక్ష మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ఓబీసీ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు తౌటం నిశాంత్, యువమోర్చా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ కొంకీస విగ్నేష్ గౌడ్, ఐటీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కోమండ్ల సప్తగిరి, బిజెపి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్, బాల్నే జగన్, కూనమల్ల పృథ్వీరాజ్, సంధ్యారాణి, సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజి నరేందర్, కందికొండ శీను, ఠాగూర్ విజయ్ సింగ్, చేను నరేష్, చిలుక కుమార్, ముత్యాల శ్రీనివాస్, కాసుల నాగేందర్ బాబు, వరంగంటి రాజ్ కుమార్, మాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భాలో దాశరథి జయంతి వేడుకలు

చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం దాశరథి కృష్ణమాచార్యులు 99వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మెట్టుపల్లి జ్యోతిప్రజ్వలన చేశారు. ఇందులో భాగంగా దాశరథి గురించి సందేశాన్ని ఇచ్చారు. 10వ తరగతి నుండి ఎం. అనూష దాశరథి పై ఉపన్యాసం సిందూజ, కవిత, సౌమ్య పద్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, షాహీన, రజిని, రజిత, పల్లవ, రాజ్యలక్ష్మి, దేవిక, ఉమ, సుజాత, రజిత, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల పట్ల చెరువులు, కుంటలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-కలెక్టర్‌తో కలిసి ధర్మారావుపేట చెరువు పరిశీలన**

*గణపురం, జూలై 22, ప్రభాతవార్త*



వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల చెరువులు, కుంటలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారావుపేట గ్రామ చెరువును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...గత సంవత్సరం జులైలో విపరీతమైన వర్షాలు వలల్ల ధర్మరావుపేట చెరువు నాలుగు చోట్ల గండి పడి ఆరుగురు వ్యక్తులు, 1140 పశువులు మరణించాయని, 40వేల ఎకరాలల్లో పంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు. 124 చెరువుల అభివృద్ధికి ప్రభుత్వ 28కోట్లు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వర్షాకాలంలో చెరువులు తెగి ఎవరికి ప్రాణం నష్టం జరుగకుండా, పంట భూముల్లో ఇసుక మేటలు వేయకుండా, పశువుల నష్టం జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం వల్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అకాల విపరీతమైన వర్షాలు పడుతూ ఉండటం వల్ల చెరువులన్నీ నిండుకుండలెక్క మొత్తం నిండుకున్నాయని తెలిపారు. వర్షాలు ఇంకా పెరిగితే మత్తడి ఒక వరుస తొలగించి నీటి విడుదల జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ఆయన సూచించారు. రైతులు వ్యవసాయం చేసుకోవాలని పంటలు పండించుకోవాలని ఆయన సూచించారు. వెళ్ళనపల్లి నుండి కొండాపూర్ మార్గంలో రాకపోకలు నియంత్రణ చేసి వేరే మార్గంలో ప్రజలు వెళ్లే విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి నరేష్, తహసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

*భూపాలపల్లి, జూలై22, ప్రభాతవార్త*



భూపాల పల్లి పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ వాస్తవ్యులు ఆర్ఎంపి డాక్టర్ పైడ్ల రఘుపతి ఇటీవల అనారోగ్యంతో చికిత్స జరుగగా నేడు ఇంటికి తిరిగి రాగా సోమవారం మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. పైడ్ల రఘుపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంఎల్ఎ వెంట పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8వ వార్డు కౌన్సిలర్ నూనే రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, నాయకులు గడ్డం రాజు, శ్రీకాంత్ పటేల్, బైక్ మెకానిక్ యూనియన్ అద్యక్షుడు గెద్దెడ రాము, కట్ల పూర్ణచందర్ పాల్గొన్నారు.

## విద్యాశాఖలో విలీనం చేయాలి

*భూపాలపల్లి, జూలై22, ప్రభాతవార్త*



సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వారందరకి క్రమబద్దీకరణ చేయాలని ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ కోరారు. ఏఐటియుసి ఆద్వర్యంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుకు సోమవారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా సమగ్రశిక్షలో వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో సుమారు 32 వేల మంది ఉద్యోగులు చాలీ చాలనీ జీతాలతో పనిచేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 రోజులు పాటు సమ్మె చేయగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తమ సంఘీభావం ప్రకటించి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్ఎ చోరవ చూపి ప్రస్తావించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు హట్కర్, సూర్యకిరణ్, వసంతలక్ష్మి, తిరుపతి, చాంద్‌పాష, చంద్రకళ, వసంత, రాణి, మమత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలి

*భూపాలపల్లి, జూలై22, ప్రభాతవార్త*



సింగరేణిని ఆర్థికంగా నిర్వీర్యం చేసే రాష్ట్ర ప్రభుత్వ చర్యలను కార్మికులంతా వ్యతిరేకించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కోరారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణికి చెందిన కార్మికులకు సౌకర్యాలు కల్పించని యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ కుట్రలకు తలొగ్గిన యాజమాన్యం సివిల్స్‌కు సమాయత్తం అయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400 మందికి లక్ష చొప్పున సహాయం అందించే చర్యను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి కార్మికుల పిల్లల విద్యా అభ్యున్నతికి ఎటువంటి తోడ్పాటు అందించని సింగరేణి యాజమాన్యం రాష్ట్ర అనాలోచిత పథకాలకు డబ్బులు కేటాయించటం దుర్మార్గపూరిత చర్యగా యూనియన్ భావిస్తుందన్నారు. సింగరేణి విద్యా సంస్థలను కాపాడు చర్యలకు చరమగీతం పాడిన సింగరేణి సంస్థ విద్యా సంస్థలను మూసివేసి సింగరేణి కార్మికుల అభ్యున్నతికి అడ్డుకట్ట వేసే సామాజిక బాధ్యతను విస్మరించి కార్మికుల ఆర్థిక వెనుకబాటుకు గురి చేసిన యాజమాన్యం సింగరేణిని ఆర్థికంగా నష్టం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. సింగరేణి ఆద్వర్యంలో వృత్తి విద్యా కోర్సులు ఇంజనీరింగ్ కళాశాల కార్పోరేట్ స్థాయి ఇంటర్మీడియట్ డిగ్రీ బాలుర కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంపదను దోచి పెట్టే యాజమాన్యం కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని బడితెల సమ్మయ్య కోరారు. నాయకులు నల్లవెల్లి సదానందం, బాషనపల్లి కుమార్, నరేష్, సురేష్, రమణాచారి, నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

**-మూగజీవి పట్ల పోలీసులు ఔదార్యం**

**-ఫోన్ కాల్‌తో స్పందించిన వెటర్నరీ డాక్టర్**

*భూపాలపల్లి రూరల్, జూలై 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిగ్నల్ పాయింట్‌లో ఎద్దులు ఆహారం కోసం రోడ్లపై ఉంటూ తిరుతున్నాయి. ఈ క్రమంలో పట్టణంలోని బీ న్యూ మొబైల్ షాపువద్ద రోడ్డుపై పడుకొని ఉన్న ఒ ఎద్దు కాలు పైకి లారీ వెనుకటైర్ వెళ్లడంతో ఎద్దు కాలుకు తీవ్ర గాయామై రక్తస్రావం జరగడంతో ఎద్దు నడవలేని పరిస్థితి ఏర్పడింది అది గమనించిన భూపాలపల్లి బ్లూకోల్ట్ పోలీసులు రాజు హోంగార్డు మహేందర్ జంగేడు వెటర్నరీ డాక్టర్ తిరుపతికి ఫోన్లో సమాచారం అందించగా వెంటనే డాక్టర్ మరియు అతని అసిస్టెంట్ విజయ్ ఎద్దు గాయపడిన దగ్గరికి చేరుకొని దానికి సరైన సమయంలో ట్రీట్మెంట్ చేశారు. వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ సరైన సమయానికి పోలీసులు మాకు సమాచారం అందించి మూగ జీవికి ట్రీట్మెంట్ అందించేలా చేశారని ఎవరు పట్టించుకోకుండా ఉంటే తీవ్ర రక్తస్రావమై ప్రాణాపాయస్థితికి ఎద్దు చేరుకునేదని డాక్టర్ తెలిపారు. దీంతో అక్కడ ఉన్నవారు పోలీసులను అభినందించారు.

## కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-కాటారం సిఐ నాగార్జున రావు**

*మహాముత్తారం, జూలై 22, ప్రభాతవార్త*

కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కాటారం సిఐ నాగార్జున రావు అన్నారు. గత కొద్ది రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు మహాముత్తారం మండలం కేశవపూర్ పెద్ద వాగు కాజువే ప్రవాహాన్ని మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తో కలిసి పరిశీలించి సిబ్బందికి రక్షణ చర్య నిమిత్తం సూచనలు చేశారు. మరియు మహాముత్తారం పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును కనుకున్నారు. మండలంలో గంజాయి నిర్మూలన పైన కొత్త చట్టాల పైన సిబ్బందికి అవగాహన కల్పించారు మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న టిపియుఎస్

*భూపాలపల్లి, జూలై22, ప్రభాతవార్త*



బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సహాయం అందించిన దాతృత్వ ంను చాటుకున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ. వరంగల్ శివనగర్‌కు చెందిన మడత ప్రవీణ్ కుమారుడు ఏడు సంవత్సరాల చిన్నారి యతిన్ తేజ్ బ్రెయిన్ స్ట్రోక్‌తో అనారోగ్యంకు గురై చికిత్స కోసం అధిక మొత్తం ఖర్చవుతుండటంతో నిస్సాయ స్థితిలో ఉండటంను గుర్తించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ స్పందించింది. రాష్ట్ర అద్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి తీరందాస్ యాదగిరి సలహాలు, సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కొలిపాక శ్రీనివాస్, కోడెం రవిప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మోతుకురి ప్రశాంత్‌లు సహృదయులైన పద్మశాలి ఉద్యోగుల సంఘం సభ్యుల నుండి విరాళాలను సేకరించారు. సేకరించిన 1,70,000 రూపాయలను చికిత్స కోసం ఎదురుచూస్తున్న బాలుడుకు అందజేయటం జరిగింది. చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆషాడంలో ఆడపడుచుల గోరింటాకు సంబరాలు

*కాటారం, జూలై 22, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గంగారం ఎక్స్ రోడ్ ఆడపడు చులు మహిళలు ఆషాడంలో గోరింటాకు సంబరాలు నిర్వ హించు కుంటున్నారు. ఒక దగ్గర చేరి గోరింటాకును సేకరించి పాత విధానంలో రోకడితో బండరాయి పైన దంచి మెత్తగా నూరిన గోరింటాకు తెల్లవారేసరికి చేతులు కాళ్లకు పెట్టుకుంటే ఎర్రగా మారుతుంటాయి...దీనితో ఆనందాలతో, భక్తిశ్రద్దలతో ఒక చోటికి చేరి ఆనందాలను పంచుకోవడం ఒక అనుభూతి. దీనివలన లాభాలు నిండుగా ఉన్నాయి అని చెప్తుంటారు. గోరింటాకు స్త్రీల గర్భాశయ దోషాలను తగ్గిస్తుదని రచయిత మధ్యలో స్త్రీ గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయని, ప్రసవం రాగానే గోరింటాకు ముద్దగా నూరి బాలింతచేత మింగిస్తే ప్రసవం వలన ఏర్పడే గర్భాశయ బాధలు నయమవుతాయని తెలిపారు. ఆషాడమాసంలో వాతావరణంలో వచ్చే మార్పుల వలన ఇన్ఫెక్షన్స్ దూరం అవుతాయి. అందుకనే ఈ నెలలో గోరింటాకు పెట్టుకోవాలి అనే సాంప్రదాయం అనాదిగా ఉంది.

# యుద్ధప్రాతిపదికన పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి

<u>*గార్ల, జులై22 ప్రభాతవార్త:*</u>

అధునాతనంగా నిర్మించిన 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో లేక మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుకోలేకపోతున్నారని, తక్షణమే యుద్ధప్రాతిపదికన పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బంది నియమించుటకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వమండల కమిటితో కలిసి కోరారు. సోమవారం సిపిఎం, ఐద్వమండల కమిటి ఆద్వర్యంలో ఆసుపత్రి ఎదుట దర్నాకార్యక్రమం చేపట్టారు. విషయాన్ని తెలుసుకొని ఆసుపత్రికి వచ్చిన శాసనసభ్యులు కోరంకనకయ్యకు ఆసుపత్రిలో ఒక్కరే వైద్యులు ఉన్నారని, మండల ప్రజలకు సరియైన వైద్యం అందక అవస్థలు



పడుతున్నారని విషయాన్ని వివరించి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు ఫోన్‌చేసి తక్షణమే వైద్యులను నియమించాలని కోరారు. ఈవానాకాలంలో పలుగ్రామాలలో సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు లేకపోవడంతో నాణ్యమైన వైద్యం అందుకోలేకపోతున్నారని, అంతేకాకుండా అత్యవసర పరిస్థితులు రాత్రిసమయంలో సరియైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయని శ్రీనివాస్ ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని ప్రభుత్వం నియమించుటకు తమవంతుగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో కందునూరి కవిత, గడ్డిపాటి రాజారావు, లోకేశ్వరావు, ఉపేందర్‌రెడ్డి, వీరస్వామి, రమా, మౌనిక, కైబాబు, వీరభద్రం, మల్లయ్య, ఉమామహేశ్వరావు, మౌలానా, మోహన్, సుజాత, పద్మ, కమల, సర్వర్, నవీన్, కోటయ్య, తదితరులున్నారు.

## మట్టిరోడ్లకు మరమత్తులు చేపట్టాలి

**-బురదరోడ్లను పరిశీలించిన సిపిఐ(ఎం)బృందం**

<u>*మరిపెడ,జూలై22,ప్రభాతవార్త*</u>



మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో గత మూడు రోజుల నుండి కురిసన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరామత్తులు చేపట్టాలని సిపిఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సికాలనీ, మర్రిగూడెం తదితర ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మట్టిరోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఎస్సికాలనీలో సవార్‌లచ్చమ్మ బజార్‌లో రోడ్డు పూర్తిగా దెబ్బతన్నదన్నారు. మర్రిగూడెం బిసి కాలనీలో వాటర్‌ట్యాంక్ బజార్‌కు సరైన రోడ్డు సౌకర్యం లేదన్నారు. కాలనీలో వీదిలైట్లు లేవన్నారు. అంగన్వాడి స్కూల్‌కు వెళ్లాలంటే గర్భిణీస్త్రీలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇట్టి విషయంపై గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు మెల్కొని వీదిలైట్లు ఏర్పాటు చేసి మట్టిరోడ్ల సమస్యను పరిష్కరించాలన్నారు. జిన్నా మాధవి, కొండ ఉప్పలయ్య, కామిండ్ల వెంకన్న, ఎర్ర వెంకన్న, జినక సైదులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాలాజిపేటలో సామూహిక అక్షరాభ్యాసం

<u>*బయ్యారం,జూలై22,ప్రభాతవార్త*</u>



అమ్మమాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలం లోని బాలాజీపేట గ్రామంలో సోమవారం సామూహిక అకరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరోజ మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలోపు వయసు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపాలని ప్రభుత్వం అందించే బలమైన ఆహారం పిల్లలకు అందిస్తున్నామని అదేవిధంగా ఆటపాటలతో పిల్లలకు విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సూరాంబ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులను పూర్తిచేయాలి

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై22,ప్రభాతవార్త*</u>



జిల్లాకేంద్రంలోని పత్తిపాక రోడ్డు వెడల్పు పనులను వెంటనే పూర్తిచేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ బృందంతో కలసి పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకులు రోడ్డువెడల్పు పనులు ప్రారంభించినప్పటికీ నేటికి పూర్తికాకపోవడంతో నాలుగు సంవత్సరాల నుండి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. రోడ్డు పనుల్లో భాగంగా తవ్విన గుంతలో నీరు చేరడంతో దోమలు విపరీతంగా పెరిగాపోయయాని తద్వారా రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. నిత్యం ప్రజలు, వాహనదారులు ఇరుకురోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్యాల కృషివిజ్ఞానకేంద్రానికి, ప్రభుత్వ వసతి గృహాలకు వెళ్లాలంటే అధికారుల సైతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం 66ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన వారి ఇంటి ఎదురుగా రోడ్డు వెడల్పు తక్కువగా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులను సత్వరమే పూర్తిచేయాలని లేనియెడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందుల మహేందర్, ఆనంద్, నాగరాజు, వెంకన్న, లాలయ్య, శ్రీను, రాము, పరమేష్, వసంత, భువనేశ్వరి, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-ప్రభుత్వ విప్**

**రామచంద్రునాయక్‌కు వినతి**

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై22,ప్రభాతవార్త*</u>

సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మానుకోటకు వచ్చిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు ఎస్ఎస్ఎ ఉద్యోగులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. గత 15సంవత్సరాలుగా



చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ కష్టమవుతుందని అన్నారు. నాడు దీక్ష సమయంలో నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎస్ఎ ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గతంలో ఎస్ఎ స్ఎ ఉద్యోగా లను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేఅని ఇప్పుడు వారిని రెగ్యు లర్ చేస్తామని మాట ఇచ్చారన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ చేయాలని వారు కోరారు. వారి వెంట ఎస్ఎస్ఎ ఉద్యోగులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## పంట నమోదును పూర్తి చేయాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు**

<u>*మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త*</u>



వర్షాకాలం 2024లో డివిజన్‌లో సాగుచేస్తున్న వివిధ పంటల సాగు వివరాలను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని రైతువేధికలో ఏర్పాటు చేసిన సమీక్షలో వారు మాట్లాడుతూ వ్యవసాయశాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరుతడి పంటలైన పత్తి, మొక్క, పెసర, కంది పంటల సాగు పూర్తి అయిందని త్వరితగతిన పంటనమోదును పూర్తిచేయాలన్నారు. పంటల నమోదులో ఖచ్చితత్వం ఉండాలన్నారు. రుణమాఫీ వివరాలు, సందేహాలను రైతులకు వివరించాలన్నారు. రైతుబంధు, రైతుభీమా, పిఎం కిసాన్ పథకాలను రైతులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ లక్ష్మినారాయణ, ఏవో తిరుపతిరెడ్డి, అన్ని మండలాల ఎవో, ఎఈవోలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-సూపర్‌వైజర్ ఉషారాణి**

<u>*మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త*</u>



అంగన్వాడి కేంద్రాలను పిల్లలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్ ఉషారాణి తెలిపారు. సోమవారం ఆండాలు అధ్యక్షతన జరిగిన అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రిప్రైమరి విద్యను అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభించిందన్నారు. రెండున్నర ఏళ్లలోపు పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించిన పిల్లలకు దృవపత్రాలు కూడా మంజూరి చేయడం జరుగుతుందన్నారు. వార్డు కౌన్సిలర్ ఫరీదాబేగం, అంగన్వాడి టీచర్లు రేణుక, స్నేహబిందు, అనురాధ, మరియా, రేష్మ, రేణుక, మంగ తదితరులు పాల్గొన్నారు.

## మారిన పాఠశాల పనివేళలు

**-డిఈవో రామారావు**



<u>*మహబూబాబాద్ రూరల్,జూలై22,ప్రభాతవార్త*</u>

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పనివేళల్లో మార్పు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని కంకరబోడ్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరధి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకొని వారిని స్పూర్తిగా తీసుకోవాలని హితవుపలికారు. పాఠశాల తెలుగు టీచర్‌తో కలసి దాశరధి గూర్చి విద్యార్థలకు తెలియజేశారు. దాశరధి నా తెలంగాణ కోటి రతణాల వీన అన్నట్లుగా నేటి విద్యార్థులు రత్నాలుగా వెలుగొందాలన్నారు. సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు కోట్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు

చిన్నగూడూరు,జూలై22,ప్రభాతవార్త



తెలుగు సాహిత్యానికి, తెలంగాణ సాహిత్యానికి ఎనలేని కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చిన మహానుభావుడు దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలు తన పురిటిగడ్డ చిన్నగూడూరు గ్రామంలో సోమవారం పండుగలాగా జరుపుకున్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవంలో పలువురు ప్రముఖులు హాజరై దాశరథి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోదుడు దాశరథి అని ఆయన శతజయంతి ఉత్సవాన్ని తన పురిటిగడ్డ చిన్నగూడూరు గ్రామంలో జరుపుకోవడం సంతోషకరం అన్నారు.

-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మాట్లాడుతూ దాశరథి తెలంగాణ గొప్ప కవి అని అతన్ని స్మరించుకుంటూ నిజాం పాలనకు వ్యతిరేకంగా తన కవితల ద్వారా మలిదశ ఉద్యమాన్ని నడిపిన గొప్ప మహానుభావుడని కొనియాడారు.ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ఖ్యాతిని భారతదేశానికి తెలియజేసిన గొప్ప మహానుభావుడు దాశరథి అని తన కవితలు, సాహిత్యం ద్వారా ఉద్యాన్ని నడిపాడన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై నిజాంకు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి పురిటిగడ్డ అయిన చిన్నగూడూరుకు రాష్ట్రంలోని ప్రముఖ కవులు, కళాకారులు చేరుకొని దాశరథిని స్మరించుకున్నారు. వారిలో కవి నందిని సిదారెడ్డి, తెలంగాణ జెఎసి సభ్యుడు దేవిశ్రీప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్‌అలీ, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, ప్రముఖ జర్నలిస్టు అడ్డగొడ రాజేష్ తదితరులు ఉన్నారు.తెలంగాణ సాహిత్యానికి ఎనలేని కృషిచేసిన దాశరథి కృష్ణమాచార్యులు పేరుమీదుగా చిన్నగూడూరు మండలానికి దాశరథి మండలంగా పేరు మార్చాలని గ్రామస్థులు, కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను కోరగా ప్రభుత్వ అధికారులతో సంప్రదించి ప్రయత్నం చేస్తానని అదేవిధంగా దాశరథి స్మృతివనాన్ని, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయుటకు కృషిచేస్తానన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహణ

నెల్లికుదురు, జూలై 22, ప్రభాతవార్త





ప్రజలు పొదుపును అలవర్చుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ప్రగతిసేవా సమితీ కార్యదర్శి గద్దల జాన్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రగతిసేవా సమితీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్దిక అక్షరాస్యతపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కుటుంబం ఆర్దికంగా సమాజంలో నిలదొక్కుకోవాలంటే పొదుపు ఎంతో ముఖ్యమని,కుటుంబాల్లో దుబార ఖర్చును తగ్గించి పొదుపు ఆలవర్చుకోవాలన్నారు.ప్రతి వ్యక్తి ఆర్దిక అభివృద్ధికి కొలమానంగా సిబిల్ స్కోర్ అనేది ఉంటుందని,సిబిల్ స్కోర్‌ను పెంచుకుని బ్యాంక్‌ల ద్వార రుణాలను పొంది తిరిగి చెల్లించడం వంటి ఆర్దిక లావాదేవిలతో ముందకు పోయినప్పుడు అన్ని పథకాలకు మనం అర్హులము అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో చెడుపాక వెంకననన,అశోక్,రాధిక,సంద్య,అశోక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించడం అభినందనీయం

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



జెడ్పీ హెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో 2019సం.లో నాటిన టేకు మొక్కలు నేడు పెరిగిన టేకు చెట్లను చూసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఏఎస్ఆర్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్‌ను అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడం అభినందనీయమని,మొక్కలు నాటడమే కాదు,సంరక్షించడం ముఖ్యమని అన్నారు.వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్న దృష్ట్యా,భవిష్యత్ తరాలను కాపాడుట కొరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటించాలని వన మహోత్సవాన్ని ఒక ఉత్సవంలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చైర్పర్సన్ గుంటి రజినికిషన్, పిసిసి మెంబర్ పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్లు లక్ష్మీరామనంద్, బత్తిని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం

**జడ్పిఎచ్ఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శన**

**రూ.10లక్షలు మంజూరి**

ఇనుగుర్తి,జూలై 22, ప్రభాతవార్త






మండల కేంద్రంలోని జడ్పిఎచ్ఎస్ పాఠశాల పరిస్ధితి శిథిలావస్థకు చేరుకుని పైకప్పు పెచ్చులూడిపోచి కూలే స్థితికి చేరుకున్న నేపద్యంలో పాఠశాలను వార్త సందర్శించి జూలై 10న "పైకప్పు పెచ్చులూడి పోయి..శిథిలావస్థలో పాఠశాల భవనం" చేరుకున్న కథనాన్ని వార్త పత్రికలో ప్రచురించడంతో స్పందించిన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ పాఠశాలలో ఉన్న టాయిలెట్సు,నీరు,పాఠశాల శిథిలావస్థను,అసంపూర్తిగా వదిలేసిన పాఠశాల నాలుగు గదులను క్షుణంగా పరిశీలించి నిర్మాణానికి సంబందించిన వివరాలను డిఈ వరుణ్‌కుమార్‌తో ఫోన్లో మాట్లాడి సంబందిత గదులను నెలలో పూర్తి చేసెలా చర్యలు తీసుకోవాలని హుకుం జారీచేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్ధులకు అందచేస్తున్న మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించారు.పాఠశాలలో హింది,పిఈటి అద్యాపకుల కొరత ఉందని విద్యార్ధులు తెలుపడంతో వారం రోజుల్లో టీచర్లను ఏర్పాటు చేస్తామని విద్యార్ధులకు హామీ ఇచ్చారు.అనంతరం వివిద కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..మండలంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి,ముఖ్యమంత్రి సహకారంతో పోలీస్‌స్టేషన్ వంటి ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ రూపారాణి,జిల్లా నాయకులు టి కుమార్,బి అశోక్,మండల అధ్యక్షురాలు కవితలతోపాటు వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ

చిన్నగూడూరు,జూలై22,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను జిల్లా సాధికారిక అధికారి వరలక్ష్మి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో మమేకమై సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎస్.ఓ లలిత, ఉపాద్యాయులు, సిబ్బంది ఉన్నారు.




## యువమోర్చా మండల అధ్యక్షులుగా సురేష్‌నాయక్

నెల్లికుదురు, జూలై 22, ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ యువమోర్చా మండల అధ్యక్షులుగా మండలంలోని మేచరాజుపల్లి పెద్దతండాకు బాదావత్ సురేష్‌నాయక్ నియమించినట్లు బిజేపి మండల పార్టీ అధ్యక్షులు వద్ది బాను ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ.... మండలంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,మండలంలోని గ్రామాల్లో బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికస్థానాల్లో బిజేపి జెండా ఎగురవేయడానికి ఆహార్నిషలు కృషిచేస్తామన్నారు.తనకు పార్టీలో ఈ అవకాశం రావడానికి నామీద నమ్మకంతో కృషిచేసిన బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి,రత్తిరాంతండ మాజీ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్,జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్,మండల పార్టీ అధ్యక్షులు బాను ప్రసాద్‌లతోపాటు పార్టీ ప్రముఖులకు,నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నెల్లికుదురు, జూలై 22, ప్రభాతవార్త



సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక మెడికల్ అధికారి మరియన్న అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రిలో ఇంచార్జీ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకుగాను సిబ్బందికి ప్రత్యేక కార్యక్రమంనకు స్ధానిక తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఓ బాలరాజు ముఖ్య అతిదులుగా విచ్చేయగా నిర్వహించిన కార్యక్రమంలో మరియన్న మాట్లాడుతూ...ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,వర్షాకాలం నేపద్యంలో అనేక సీజనల్ వ్యాదులు జలుబు,దగ్గు,ఫ్లూ,జ్వరం వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వర్షంలో తడువకుండా ఉండాలని,దుమ్ము,దూళి ఉండే ప్రదేశాల్లో ఉన్నప్పుడు ముక్కు,నోటికి మాస్కు ధరించడం మంచిదని,వర్షాకాలంలో ఎక్కువగా విషజ్వరాలు మలేరియా,డెంగీ,టైఫాయిడ్ దోమలు కుట్టడం వలన వస్తున్నందున రక్షణ కోరకు ఇంట్లోకి దోమలు రాకుండా చర్యలు చేపట్టడం,దోమ తెరలు వాడటం వంటి సురక్షిత పద్దతులపై ప్రజలకు అవగాహణ కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అస్పత్రి సిబ్బంది, అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లు,పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యుటి డిఎంఎచ్‌ఓ ఆకస్మీక తనిఖీ

దంతాలపల్లి,జూలై 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పిఎచ్‌సీని డిప్యుటి డిఎంఎచ్‌ఓ డాక్టర్ మురళీధర్ సోమవారం ఆకస్మీక తనిఖీ నిర్వహించారు.తనిఖీలో బాగంగా అస్పత్రి నిర్వాహాణ,ప్రతిరోజు అస్పత్రికి వస్తున్న రోగుల వివరాలను పరిశీలించి,సీజనల్ వ్యాదుల పట్ల తగు సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# ఏటీఎం దొంగలను పట్టుకున్న హన్మకొండ పోలీసులు

**వరంగల్ క్రైమ్, జులై 22, ప్రభాతవార్త :**

తమ జల్సాల కోసం డబ్బులు సరిపోక ఏటిఎం దొంగతనాలు చేస్తున్న ముగ్గురిని హన్మకొండ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ సతీష్, టాస్కోర్స్ సిఐ అబ్బయ్యతో కలిసి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. పతేపూర్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శుభం మరియు ఇతని గర్ల్‌ఫ్రెండ్ ప్రియాంకతో కలిసి శివవీర్‌సింగ్, హనిష్ సింగ్, సత్యవీర్ మరియు ప్రియాంక వీరం దరూ ఒక బట్టల షాపులో పనిచేస్తున్నారు. ఆ షాపులో వచ్చే జీతం సరిపోక పోవడంతో శుభం వారికి నేను చెప్పిన పనిచేస్తే మీకు డబ్బులు బట్టలు మరియు ఖరీదైన ఫోన్లు కొనిస్తాను ఇతర రాష్ట్రాలలో ఏటిఎం మిషన్స్ లలో ఉన్న డబ్బులను కొన్ని పనిముట్లు ఉపయోగించి నేను దొంగతనం చేసుకొని వస్తుంటాను. ఇప్పుడు ఇక్కడ కూడా ఏటిఎంలో దొంగతనాలు చేద్దామని చెప్పగానే వారు దొంగతనం చేయడానికి సిద్ధపడ్డారు. శుభం వారిని ఆంధ్రప్రదేశ్ చంద్రాపూర్, నాగపూర్ ప్రాంతాలకు తీసుకెళ్లి ఏటిఎంలలో దొంగతనం ఎలా చేయాలో వారికి నేర్పించారు. అనంతరం వారు హన్మకొండ నయీమ్ నగర్ మెయిన్‌రోడ్‌లోని కెనరాబ్యాంక్ ఏటిఎంలో మొదటిసారి వెయ్యి రూపాయలు దొంగిలించారు. ఆ తర్వాత ఏంజిఎం రోడ్డులో ఉన్న ఎస్బీఐ బ్యాంకులో




తమ దగ్గర ఉన్న పనిముట్లతో ఏటిఎంలో పదివేల రూపాయలు, సోమవారం హనుమకొండ లోకల్ బస్ డిపో సమీపంలో ఉన్న కెనరాబ్యాంక్ ఏటిఎంలో తమ దగ్గర ఉన్న పని ముట్లతో ఏటిఎంలో 6 వేల 500 రూపాయలు దొంగలించారు. ఆతరువాత హనుమకొండ గెస్ట్ హౌస్ ప్రాంతంలో ఉన్న కెనరాబ్యాంకు ఎటిఎం వద్ద 2000రూపాయలు, నయీమ్ నగర్ మెయిన్ రోడ్‌లో వెయ్యి రూపాయలు, హన్మకొండ బస్టాండ్ హనుమాన్ గుడి దగ్గరలో ఉన్న కెనరాబ్యాంక్ ఎటిఎంలో 5 వేల రూపాయలు దొంగలించుకొని ఒక లాడ్జిలో ఉన్నారు. సోమవారం ఉదయం హనుమకొండ ప్రాంతంలోని ఏటిఎం బ్యాంకు డామేజ్ చేసిన ప్రాంతాన్ని హనుమకొండ పోలీసులు సందర్శించి అనుమానితుల కోసం సెర్చ్ చేయగా పోలీసులను చూసి ముగ్గురు దొంగలు పారిపోతుండగా పోలీసులు పట్టుకొని వారి వద్ద ఉన్న 6 వేల 500 రూపాయలతో పాటు ఏటిఎంలో దొంగతనం చేయుటకు ఉపయోగించే ఇనుప పట్టీలు, స్క్రూ డ్రైవర్లు, చేతి గడియారాలు, మూడు సెల్ ఫోన్లు, రెండు ఏటిఎంలు స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్‌కు పంపించినట్లు ఎసిపి తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే చాకచక్యంగా దొంగలను పట్టుకున్న హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్సైలు టాస్క్ ఫోర్స్ సిఐ అబ్బాయి ఏసీపీ అభినందించారు.




## వాహన ప్రమాధంలో వార్డు ఆఫీసర్ మృతి

**మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త**

జిల్లాలోని మరిపెడ మున్సిపల్ కార్యాలయలంలో పనిచేస్తున్న వార్డు ఆఫీసర్ యాకన్న సోమవారం ఖమ్మంలో జరిగిన వాహన ప్రమాధంలో మరణించినట్లు తెలంగాణ మున్సిపల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగు రమేష్ తెలిపారు. యాకన్న సతీమణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు. దీంతో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం తరుపున సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. వీఆర్వోలకు పదోన్నతులు కల్పించాలని మొదటి నుండి ఉద్యమం చేసిన యాకన్న అర్ధాంతరంగా ప్రమాధంలో మరణించడం బాధాకరం అన్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటగోపాల్‌లు సంతాప సందేశాన్ని పంపించినట్లు తెలిపారు. కాగా సంతాపం తెలిపిన వారిలో లింగాల కుమార్, దిలీప్, రామకృష్ణ, సుధాకర్, సిహెచ్ శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.



# పడకేసిన వంద పడకల ఆసుపత్రి

### పడకేసిన వంద పడకల ఆసుపత్రి
### -రెండేళ్లయినా పూర్తికాని ఆసుపత్రి పనులు
### -ఎదురుచూస్తున్న ప్రజలు

**పరకాల- ప్రభాతవార్త:**

పట్టణంలో 2022లో ప్రారంభమైన వంద పడకల ఆసుపత్రి పనులు నత్తే నయంగా సాగుతున్నయి. పరకాల పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో మొదలు పెట్టిన ప్రభుత్వసుపత్రి భవన నిర్మాణ పనులు అర్ధాంరతంగా నిలిచి పోయాయి. దీంతో అనుకున్న ప్రయోజనం నెరవేరడం లేదు. దిన దినాభివృద్ధి చెందుతున్న పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి చొరవతో కేసిఆర్ ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అంగీకరించి... ఆ మేరకు 39 కోట్ల రూపాయల నిధులు కేటాయించింది. దీంతో 2022లో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు కూడా చేపట్టి భవనాలను నిర్మించారు. అయితే ఇంతలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. మారిన ప్రభుత్వంతో పాటే పరకాలలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయి. నిజాం కాలంలో నిర్మించిన పాత ఆసుపత్రిలో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు మెరుగైన సదుపాయాలు లేవు. ఒకప్పటి జనాభాతో పోలిస్తే కొంత కాలంగా పట్టణ జనాభా బాగా పెరిగింది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తే భవిష్యత్తులో పరకాల పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల వారికి కూడా అనువుగా ఉంటుందని భావించారు. అందులో భాగంగా పనులకు శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు స్థానికులు తమకు పెద్దాసుపత్రి రాభోతుందని సంతోషించారు. అయితే



నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వారి సంతోషానికి బ్రేక్ పడినట్లయింది. ప్రభుత్వం మారడంతో పాటు ఎమ్మెల్యేరేవూరి ప్రకాష్‌రెడ్డి ఎన్నికయ్యారు. నాటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓడిపోయి కొత్తగా రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నాటి ప్రభుత్వ హయాంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టరుకు ప్రభుత్వం నుంచి అప్పటికే ఊర్తి చేసిన పనులకు బిల్లులు మంజూరు కావడం లేదు. ఫలితంగా సదరు కాంట్రాక్టర్లు పనుల్ని నిలిపి వేశాడు. ఇక ప్రభుత్వం మారిన తర్వాత కొన్ని రోజులకే లోక్‌సభ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో పూర్తిగా రాజకీయ వాతావరణమే నెలకొనడంతో ఈ పనులు గురించి పట్టించుకున్న వారే లేకుండా పోయారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచి పోవడంతో అసంపూర్తిగా మిగిలిన భవనం ప్రస్తుతం అసాంఘీక శక్తులకు కేంద్రంగా మారింది.కొంత మంది ఆకతాయిలు అసంపూర్తిగా నిలిచి పోయిన భవనాన్ని తమ కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. రాత్రిపూట వారికి ఇదో అసాంఘీక కేంద్రంగా తయారవుతోంది. భవనంలో చాలా చోట్ల మధ్యం తాగి అక్కడే పడేసిన బీరు బాటిళ్లు... ఇతర ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పరిస్థితి ఎంత అధ్వాన్నంగా మారిందంటే... అక్కడే నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి స్థానికంగా జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాల గురించి పోలీసు స్టేషన్‌లో కుడా ఫిర్యాదు చేసే వరకు వెళ్లింది. పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనంలో యదేశ్చగా అసాంఘీక కార్యకలాపాలు సాగుతుంటే పట్టించుకున్న అధికారి లేరని స్థానికులు విమర్శిస్తున్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన వంద పడకల ఆసుపత్రి భవన విషయంలో రాజకీయ విమర్శలు కూడా చేసుకున్నారు. ఈ ఆసుపత్రి భవనాన్ని మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఈ విషయమై రాజకీయ సవాల్ కూడా చేశారు. ప్రబుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా 39 కోట్ల రూపాయలతో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణం అర్ధాంరతగా నిలిచిపోవడంతో ప్రజలకు సకాలంలో వైద్య సదుపాయాలు సమకూర్చే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా నిర్మాణ పనులు మరింత కాలం జాప్యమయితే... వ్యయం పెరిగి ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడే ప్రమాదం ఉంది. కాబట్టి వైద్యాధికారులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రుల చొరవ తీసుకొని ఆసుపత్రి భవనాన్ని వెంటనే పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని పరకాల ప్రాంత ప్రజలు కోరుతున్నారు. పట్టణ ప్రజలకు ప్రస్తుం ఏ చిన్న జబ్బు వచ్చినా వరంగల్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లి బాగు చేసుకోవాల్సిందే. ఈ ఆసుపత్రి పూర్తయితే దాదాపు 13 మండలాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం ఇక్కడికి వస్తారు. ఇప్పటికైనా త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ స్మితాసభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :**

అఖిల భారత సర్వీస్‌లకు దివ్యాంగులకు రిజర్వేషన్‌లు అవసరం లేదని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ స్మితాసభర్వాల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల హక్కుల సాధికారిత సంస్థ అధ్యక్షులు, కేయూ ప్రజాపాలన శాస్త్రం విభాగాధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సకలాంగులైన కొంతమంది కుహనా మేధావులు, ఉద్యోగులు అదేపనిగా దివ్యాంగులను హేళన, అపహాస్యాలు చేస్తూ మాట్లాడడం పరిపాటిగా మారడం సిగ్గుచేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోడ్ ఆఫ్ కండక్ట్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన స్మితా మీద చట్టపరమైన చర్యలు ప్రభుత్వాలు వెంటనే తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్‌లో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం కేసులు నమోదు చేయాలని దివ్యాంగులకు పిలుపునిచ్చారు. ఒక పాలనారంగమే కాదు అన్నిరంగాల్లో సకలాంగులకన్నా దివ్యాంగులే అత్యంత నిజాయితీ, నిబద్ధతతో సేవ అంది స్తున్నారని తెలిపారు. ఒకలా స్మితా అన్నట్లుగా పైలెట్, సర్జన్లకు దివ్యాంగులకు అంత స్వేత లేదంటే దానికి సిగ్గు పడాల్సింది టెక్నాలజీని డెవలంమెంట్ చేయని సైన్స్‌దని చెప్పారు. రాష్ట్రంలో 20శాతం దివ్యాంగుల ఓట్లతో గద్దెనెకిన రాజకీయ నాయకులు ఖండించడానికి ఎందుకు నోరు రావడం లేదని ఈసందర్భంగా ఆయన ప్రశ్నించారు.



## వర్షాలతో కూలిన ఇండ్లు

**బచ్చన్నపేట, జూలై 22 ప్రభాతవార్త :**

గత నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల బచ్చన్నపేట పంచాయతీలోని బచ్చన్నపేట గ్రామానికి చెందిన డీలర్ అజయ్, నల్లగొప్పుల ఏషమ్మలకు సంబంధించిన ఇండ్లు కూలిపోయాయని తెలిపారు. వర్షాల వల్ల ఇల్లుకూలి చాలా నష్టపోయామని, ప్రభుత్వ పరంగా నిరుపేదల సహాయం అందించాలని వారు కోరారు. కూలిన ఇంటి వివరాలను స్థానిక తహసీల్దార్‌కు అధి కారులకు సమాచారం ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి అనిరాజ్ తెలిపారు. వర్షాలతో ఇల్లుపూరనఇతగా కూలిపోయి నిరాశ్రయులయ్యారని ఆయన పేర్కొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషిచేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని..మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. యువత మాదకద్రవ్లాకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని సోమవారం ఎస్పీ పత్రికా ప్రకటనలో తెలిపారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని, ఎంతో మంది జీవితాలు మధ్యంతరగా ముగిసి పోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్ద ఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడయినా గంజాయి సేవించిన, అమ్మినా, రవాణా చేసినా, ఏదేని డ్రగ్స్ సమాచారం గురించి తెలిస్తే సెల్ 87126 58111కు సమాచారం ఇవ్వాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతా యని, ప్రోత్సహకాలు అందిస్తామని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.




# అప్రమత్తంగా ఉండండి

## మంత్రి సీతక్క

వాజేడు, జూలై 22, ప్రభాతవార్త:

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్‌శాఖ మాత్యులు దనసరి సీతక్క పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో పర్యటించిన ఆమె బొగత జలపాతం వద్ద ఇందిరా స్త్రీ శక్తి క్యాంటిన్‌ను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలను లక్షలాది కారులను చేయాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉపాధి కల్పిస్తూ స్త్రీశక్తి క్యాంటిన్‌లను ప్రారంభిస్తున్నారని



అందులో భాగంగా, బొగత జలపాతం వద్ద క్యాంటిన్ ను ప్రారంభించినట్లు ఆమె అన్నారు. దూర ప్రాంతాల నుండి బొగత జలపాతానికి వస్తున్న పర్యాటకులకు సరైన ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని రెస్టారెంట్‌లకు వెలితే రుచికరమైన భోజనం లభించడం లేదని, స్త్రీ శక్తి క్యాంటిన్‌లలో కమ్మనైన అమ్మచేతి వంట దొరుకుతుందని ఆమె అన్నారు. క్యాంటిన్ నిర్వాహకులు స్వచ్ఛమైన తెలంగాణ తెలుగు వంటకాలను చేసి పర్యాటకులకు అందించాలని రుచికరమైన ఆహారం ఉంటే సుదూర ప్రాంతాల నుండి కూడా వచ్చే పర్యాటకులు స్త్రీ శక్తి క్యాంటిన్‌ను ఆదరిస్తారని అన్నారు. పర్యాటకులందరూ స్రీ శక్తి క్యాంటిన్‌ను



సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె అన్నారు. అనంతరం తెలంగాన నయాగార అయిన బొగత జలపాతాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.



బొగత అందాలు కనువిందు చేస్తున్నాయని పర్యాటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిం చాలని అధికారులకు సూ చించారు. అంతకు ముందు గోదావరి బ్రిడ్జి పై గోదావరి వరదను పరిశీలించిన ఆమె లోతట్టు ప్రాంతాల వారిని అప్ర మత్తం చేయాలని ఎవరికి ఇబ్బందులు లేకుండా అన్ని చర ్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టరన దివాకర్ టిఎస్., అడిషనల్ కలెక్టర్ శ్రీజా, ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, మండల సెప్షల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, సీఐ కుమార్, పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో విజయ, ఎంపివో శ్రీకాంత్ నాయుడు, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రరూపం దాలుస్తున్న కాళేశ్వరం గోదావరి

మొదటి పేజి తరువాయి

హెచ్చరిక జారీ చేశారు.

**-పుష్కర ఘాట్‌ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు**

భారీ వర్షాల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు పుష్కర ఘాట్‌ను సందర్శించారు. పలు శాఖల అధికారులకు సూచనలు చేస్తూ రైతులు ప్రజలు మత్స్యకారులు బయటికి రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఘాట్ వద్ద చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరించారు. గోదావరి పరివాహక గ్రామాలైన పూసుకుపల్లి కుంట్లం పలుగులు అన్నారు. చంద్రుపల్లి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంచాలని అవసరమైతే పునరావాసాలకు





తరలించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉంచాలని అవసరమైతే పునరావాసాలకు తరలించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. అదేవిధంగా కాళేశ్వరంలోఇ త్రివేణి సంగమం వద్ద నిర్వహించే శ్రద్ధాకర్మ పూజా కార్యక్రమాలను సోమవారం నుండ నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు ప్రజలు గమనించి గోదావరి నదిలో స్నానాలు ఆచరించరాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ వీరభద్రయ్య, మహదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



వాతావరణ శాఖ సూచన మేరకు మంగళవారం వరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, నదులు, వాగులు, చెరువులు, వరదలకు ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలు అవసరమైతే తప్ప వర్షపు రోజులలో ప్రయాణం చేయొద్దని, ఇళ్ల నుండి బయటకు రావొద్దని, పశువులను ఆరు బయట మేతకు వదలొద్దని ఆయన సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎన్‌డిఆర్‌ఎఫ్ టీము పంపించాలని ప్రభుత్వానికి లేఖ పంపినట్లు కలెక్టర్ తెలిపారు.

# గండం గట్టెక్కింది

మొదటి పేజి తరువాయి





వారం రోజుల క్రితం కూబింక్‌కు వెళ్లిన పోలీసులు పెనగోలు గుట్టలో చిక్కు కోగా, వారిని సోమవారం హెలికాప్టర్ ద్వాఆర మండలంలోని మండపాక హెలికాప్టర్ ద్వారా తరలించడంతో పెద్ద గండం గట్టెక్కి నట్లయింది. గత వారం రోజుల క్రితం పోలీసులకు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరగగా, ఒక మావోయిస్టు మరణించిన సంఘటన విధితమే. కూంబింగ్ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణమైన పోలీసులకు భారీ వర్షాలతో వాగులలో వరద పెరగడంతో పెనుగోలు గుట్టల్లో చిక్కుకున్నారు. గత మూడు రోజుల నుండి రావడానికి ప్రయత్నం చేయగా, కుదరక పోవడంతో పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సోమవారం హెలి కాప్టర్ ద్వారా రిస్క్యూ టీమ్‌ను పంపి వారిని సురక్షితంగా మండపాక తర లించారు. వీరు గుట్టలు దిగుతున్న సందర్భంలో కొంత మందికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ములుగు జిల్లా ఆస్పత్రికి తర లించారు. ఈ రిస్క్యూ ఆపరేషన్‌ని జిల్లా ఎస్పీ శబరీష్, ఏఎస్పీ శివమ్ ఉపా ధ్యాయలు ప్రత్యేక పర్యవేక్షణలో జరిపినట్లు తెలిసింది. చిక్కుకున్న పోలీసులు సుమారు 100 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో పెద్ద గండం నుండి గట్టెక్కిట్లయింది.

# రామప్పను సందర్శించిన ఎస్పీ డా.శబరీష్

వెంకటాపూర్, జూలై 22, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారిని సాదరంగా ఆహ్వానించి శ్రీ రామ లింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎస్పీని ఆలయ పూజారులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ కుమార్ ఉన్నారు.



# ఘనంగా దాశరధి శతజయంతి వేడుకలు

**-చిన్నగూడూరులో దాశరథి విగ్రహానికి నివాళులు**

**-పాల్గొన్న ప్రముఖులు**

మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త



దాశరథి శతజయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, దేశపతి శ్రీనివాస్, సాహిత అకాడమి మాజీ చైర్మన్ నందిని సిదారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిలు మొదటగా చిన్నగూడూరులోని దాశరథి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీతో చిన్నగూడూరు నుండి మహబూబాబాద్‌కు చేరుకున్నారు. ఈ మేరకు స్థానిక ఎస్ఎస్‌విఎల్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా తన కవితల ద్వారా మలిదశ ఉద్యమాన్ని నడిపిన మహానుభావుడు దాశరథి అని కొనియాడారు. నేటి యువత దాశరథి ఆశయాలను మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సలహాదారులను సంప్రదించి దాశరథి పేరుమీదుగా గ్రంథాలయం, అదేవిధంగా స్మృతివనాన్ని ఏర్పాటు చేయుటకు తనవంతు కృషిచేస్తానన్నారు. తెలంగాణ సాహిత్యాన్ని హిమాలయాల ఎత్తుకు తీసుకెళ్లిన మహానుభావుడన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడడంతో జైలు జీవితాన్ని గడుపాల్సి వచ్చిందన్నారు. కేవలం 20ఏళ్ల యుక్త వయసులోనే ప్రజల కోసం తాను పద్యాలనందిస్తూ నిజాం సర్కారు సాగిస్తున్న ఆకృత్యాలకు తిరుగుబాటు చేసి దుష్టపాలనను ఎండగట్టాడన్నారు. అనంతరం కవులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయు)రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, అడ్డగొడ రాజేష్, గునిగంటి కమలాకర్, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, రచయితలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**

మరిపెడ,జూలై22,ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న చదువు దోపిడిలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక మండల విద్యాశాఖ అధికారి భూక్య పూల్‌చంద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని పాఠశాలల్లో పుస్తకాలు అమ్మడాన్ని వ్యాపారంగం చేస్తున్నారన్నారు. వర్షాకాలంలో ఒక వైపు కురుస్తుంటే మరోవైపు విద్యను బోధిస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలో ఫిట్‌నెస్ లేనటువంటి బస్సులు నడుపుతున్నారన్నారు. ఒక్కగదిలోనే 100మందికి పైగా గొర్రెల మందలను తోలినట్టుగా తొలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, కేశవ, ప్రణయ్, సందీప్, సతీష్‌కుమార్, పృధ్వి, మల్లేశం, శ్రీను, సంతోష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

మహబూబాబాద్‌రూరల్,జూలై22,ప్రభాతవార్త



మండలంలోని వేంనూరు పాఠశాలలో 70మంది విద్యార్థులకు రాఘవేంద్ర హోంనీడ్స్ యజమాని సోమ అనిల్ వారి తండ్రి సోమ రవీందర్ జ్ఞాపకార్థం టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించుటకు ముందుకు వచ్చిన అనిల్‌కు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, స్వామినాథ్‌బాబు, సుధాకర్, ప్రసాద్, భోజస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ద్వారా వచ్చిన భూములకు పట్టాదారుపాస్‌పుస్తకాలు అందించాలి

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

మహబూబాబాద్,జూలై22,ప్రభాతవార్త



ఐటిడిఏ ద్వారా వచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వి.ఎస్ లక్ష్మిపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 260లో 3.22ఎకరాలు, 345/ఎలో 6ఎకరాల భూమిని ఎకరానికి రూ.60వేల చొప్పున మొత్తం 9.22ఎకరాలకు 5.73లక్షలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. సదరు భూమిని విక్రయించిన రైతులు తమ రాజీకయ పలుకుబడితో అట్టి భూమిని గిరిజనులకు అప్పగించకుండా అతనే సాగుచేసుకుంటున్నాడు. ఇట్టి విషయంపై బాధితులు గత పది సంవత్సరాల నుండి జిల్లా కార్యాలయం, ఐటిడిఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. సమస్యను పరిష్కరించకపోగా తిరిగి బాధితులపైనే కేసులు పెడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి అట్టి భూమిని పేద గిరిజనులకు పట్టా చేయించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, గంసి, బాలకృష్ణ, రవీందర్, రవినాయక్, భూ బాధితులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పండుగగా చేసుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

గార్ల, జూలై22 (ప్రభాతవార్త:



దేశానికి వెన్నుముకలా నిలుస్తున్న రైతన్నకు అన్ని విధాలా సహకరిస్తు వెన్నుదండుగా నిలవడమే కాక వ్యవసాయాన్ని ఒకపండుగలా చేసుకునేలా ప్రభుత్వం అండగా ఉంటు ప్రోత్సహిస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. పంటకు కావల్సిన సాగునీరు ప్రతిఎకరాకు అందించాలనే లక్ష్యంగా మండల పరిధిలోని ముల్కనూరు కట్టు కాలువ, పుల్లూరు, పోచారం, పినిరెడ్డిగూడెంలోని కొండలమ్మ చెరువుల మరమ్మతుల పనులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పనులను జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి భట్టు నాగరాజు, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, ఎంపిటిసీలు, నాయకులు, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయా చెరువుల మరమ్మతుల పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తు రైతులకు పదికాలాల పాటు ఉపయోగపడేవిధంగా త్వరితగతిన పూర్తిచేయాలని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటు వారిఅభ్యున్నతికి కృషిచేయడమే లక్ష్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచతప్పక దశలవారిగా పథకాలను అమలు చేయడమే ప్రభుత్వం విధిఅన్నారు. రైతుకు ఇచ్చిన మాటప్రకారం మడమతిప్పకుండా లక్షరూపాయల రుణమాఫి అమలు చేసి రైతుకళ్ళల్లో ఆనందాన్ని గుండె నిబ్బరాన్ని ప్రభుత్వం నింపిందని ఆఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంఫలాలు అన్నివర్గాల ప్రజలకు అందేలా చూడాలని కోరారు. అనంతరం స్థానిక సొసైటి కార్యాలయంలో పిఇనరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్యబుజ్జికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ 19,500 విలువ గల చెక్కును ఆమేకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, మన్నెపల్లి సుగుణాదేవి, బాణోత్ మంజుల, ధనియాకుల రాజకుమారి, ఇరిగేషన్ ఏఈ వంశీకృష్ణ, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరావు, బాణోత్‌రవి, మన్నెపల్లి సైదయ్య, గుగులోత్‌శ్రీను, మాళోత్ సురేష్, యాకూబ్‌పాష, తదితరులున్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

**-పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్**

బయ్యారం,జూలై22,ప్రభాతవార్త



బయ్యారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యం లో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజాణికం నుండి ప్రధాన మంత్రి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దు, చింటూ, వినేష్, శ్రీదేవి, హన్మంతు, ప్రకాష్, రహీం, వెంకన్న, దినేష్, కావ్య, జీవనజ్యోతి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలతో వ్యాదులు దూరం

**-తొర్రూరు ఉపవైద్యాధికారి డాక్టర్ మురళిధర్**

మరిపెడ,జూలై22,ప్రభాతవార్త

సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే వ్యాదులు దూరమవుతాయని తొర్రూరు ఉపవైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాదులపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఈగలు, దోమల వలన వచ్చే వ్యాదులపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ఉన్న ఆరోగ్య సిబ్బంది, పంచాయతీరాజ్, రెవెన్యూ, అంగన్వాడి సిబ్బంది కలసి ప్రతి గ్రామంలో ఫివర్ సర్వే చేయాలన్నారు. డ్రైడే నిర్వహించాలని, వర్షం నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆయిల్‌బాల్స్, స్ప్రే చేయాలని, దోమలు పెరుగకుండా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. దోమల వలన ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడువాపు, చికెన్‌గున్యా వంటి ప్రమాధకర వ్యాదులు సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు డి.సైదులు, ఎంపిడివో రామారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ఎంపివో పూర్ణచందర్, హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.



## సమస్య పరిష్కారంలో సమిష్టి కృషి ఎంతైనా అవసరం

గార్ల, జులై22 (ప్రభాతవార్త):



మండల పరిధి గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత, ముందస్తు జాగ్రత్త చర్యలతో సమస్య పరిష్కారంలో సమిష్టి కృషి ఎంతైనా అవసరమని వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్నివిభాగాల అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, కళాశాలలు, పాఠశాలలు, వసతిగృహాలు, గ్రామీణ ప్రాంతాల పరిసరాలు శుభ్రతతోనే సీజనల్ వ్యాధుల బారినుండి బయటపడవచ్చని అందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సాధ్యమవుతుందని అందరి కృషి అవసరమన్నారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన, ర్యాలీలు చేపట్టి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈసీజనల్‌లో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలను వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి రామారావు, తహశీల్దార్ రవీందర్, ఎంపిఒ రజిని, ఏపిఎం నరేందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, రామచంద్రు, హీరాలాల్, మాళోత్‌శివనాయక్, వీరునాయక్, సరస్వతి, సిహెచ్ఓ, హెచ్ఈఓ సూపర్‌వైజర్లు, ఇస్మాయిల్‌బేగ్, రాధాకృష్ణ, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, పిడిఎంఓలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, పంచాయితీల కార్యదర్శులు, తదితరులున్నారు.

## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

గార్ల, జులై22 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు అద్యాపకులతో కలిసి దాశరథి కృష్ణమాచార్యుల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతు దాశరథి తన రచనలతో తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారని, నాతెలంగాణ కోటి రతనాలవీణ వంటి ఎన్నోరచనలు చేసి తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయమైందని కొనియాడారు. దాశరథిలాంటి కవులను స్ఫూర్తిగా తీసుకొని తమభవిష్యత్‌ను రూపుదిద్దుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, అద్యాపకులు రఘుబాబు, ఆనందకుమార్, జోగ్యానాయక్, వేముల రవీందర్, సత్యనారాయణ, గొడుగు సోమన్న, నాగేశ్వరావు, రాంబాబు, శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, నాన్‌టీచింగ్ విమల, డిఎన్‌జిపి అంబేద్కర్, విద్యార్థులు, తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

నెక్కొండ, జులై 22, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని వనప్రేమి నల్గొండ సమ్మయ్య అన్నారు. సోమవారం ఆయన మండలంలోని గుండ్రపల్లి గ్రామంలోని గంగమ్మగుడి వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ల శివకుమార్‌యాదవ సంఘం బోళ్ల కొమురయ్యల చేతుల మీదుగా మర్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు ఈ ప్రకృతిని సంపదను అందించాలంటే, గ్లోబల్ వార్మింగ్‌ను అధిగమించాలంటే కేవలం మొక్కలు నాటి సంరక్షించడం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

## విద్యారంగానికి నిధులు కేటాయించాలి

గార్ల, జులై22 (ప్రభాతవార్త):



ఈనెల28 నుండి జరుగనున్న అసెంబ్లి సమావేశాలలో బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్దికి కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ డిమాండ్ చేశారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కోరంకనకయ్యకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో విద్యకు సరియైన నిధులు కేటాయించగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు కృషి చేయాలన్నారు. తెలంగాణ విభజన హమీల ప్రకారం రాష్ట్రంలో ప్రతిజిల్లాకు నవోదయ, ఐఐటి, ఐఐఎం లాంటి విద్యాసంస్థలు రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా జరగలేదని, ఆదిశగా ఈప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తు తీర్మానాలు చేయాలని, జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేలా ప్రభుత్వం తీర్మానాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీగోడ నిర్మాణం, స్థానికంగా ఎస్ఎంహెచ్ హస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరగా స్థానిక జూనియర్ కళాశాలకు మాసొంత ఖర్చులతో ప్రహరిగోడ నిర్మాణం చేపడుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు శివ, సాయి, వేణు, సంతోష్, తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కురవి,జూలై22,ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జెడ్పిసిఈవో నర్మదతో కలసి వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి మందులను పంపిణీ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. యాంటి లార్వా యాక్టివిటీస్ చేపట్టాలన్నారు. పైప్‌లైన్ లీకేజి కాకుండాచూడాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా ప్రతి మూడు రోజులకు ఒకసారి ఫాగింగ్ చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల రెవెన్యూ, వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సతీష్‌కుమార్‌కు ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి,జులై 22, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కూనూరు సతీష్‌కుమార్ కోరమండల్ అగ్రిసెన్స్ ప్రైవేటు లిమిటెడ్ వరంగల్ సేల్స్ అధికారిగా విధులు నిర్వహిస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయలు అయ్యాయి. సోమవారం నర్సంపేట అగ్రి పురుగు మందుల కంపెనీల ప్రైవేటు యూనియన్ ఆద్వర్యంలో సోమవారం పరామర్శించి బాదితునికి రూపాయలు 5వేల ఆర్థిక సహయం అందజేశారు. ఎలా ప్రమాదం జరిగింది గాయాల గుర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్రి యూనియన్ నర్సంపేట అధ్యక్షులు బేతి నగేష్, ఉపాధ్యక్షులు ఒడెలు, హరిప్రకాష్, గౌరవ అధ్యక్షులు కొలిపాక సుభాష్, కోశాధికారి కుమారస్వామి, సలహాదారుడు తోటకూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని సోమవారం నర్సంపేటలోని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొగిలిచెర్ల సందీప్ మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం అవలంబించిన విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలనే అవలంభిస్తుందన్నారు. మాటలకే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఆచరణలో ప్రజా పాలన అనేటువంటి దానికి పారదర్శకత చూపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో అయిన విద్యారంగానికి 30% నిధులు కేటాయించి చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్, రవళి, రమ్య, వెంకటేష్, రాము, సంధ్య, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జులై 22, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందుపట్ల లక్ష్మీ అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు, పెన్సిళ్ళు, రాజమాత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య,మధ్యాహ్నభోజనం పాఠ్యపుస్తకాలు రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అప్పాల నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, జులై 22, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 122 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. పది మందికి రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన చుట్టు గుంతలలో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలన్నారు. మన పరిసరాల్లో పగిలిన కొబ్బరి చిప్పలు, టైరు ముక్కలు, పగిలిన పెంకులు ఉంచుకోవద్దన్నారు. వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు, రమ, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## జీఎం ఆఫీస్‌కు నో ఎంట్రీ....?

### జర్నలిస్టులకు సైతం నో......?

కోల్‌బెల్ట్, జూలై22, ప్రభాతవార్త

సింగరేణిలోని ఏ డివిజన్‌లో లేని విధంగా భూపాలపల్లి ఏరియాలో కొత్త విధానాలకు తెరలేపారు. సింగరేణి పరిపాలన విభాగం అయిన జనరల్ మేనేజర్ కార్యాలయంకు ఎవరూ లోపలికి వెళ్లాలన్నా సెక్యూరిటి పాయింట్ వద్ద తప్పకుండా ఏ విభాగంకు వెళ్లాలో, ఎందుకు వెళుతున్నారో...పూర్తి వివరాలను నమోదు చేసిన అనంతరం సంబందిత అధికారులు అనుమతి ఇస్తే తప్ప లోపలికి ప్రవేశం లేకుండా పోతున్నది. సింగరేణి జీఎం కార్యాలయం లోపలికి సింగరేణి కార్మిక కుటుంబాలు, యూనియన్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు గతంలో వివిధ పనుల నిమిత్తం వెళ్లటం జరిగేది. ఇటీవల భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వచ్చిన ఓ ఉన్నతాధికారి ఇతర ఏరియాల్లో లేని విధంగా సెక్యూరిటి పాయింట్ వద్ద జీఎం కార్యాలయంకు వచ్చే వారు తప్పనిసరిగా వివరాలను నమోదు చేయాలని హుకుం జారీ చేశారు. దీంతో సంబందిత సెక్యూరిటి విభాగంకు చెందిన ఉద్యోగులు ఏరియా స్థాయి అధికారి ఆదేశాల మేరకు జీఎం కార్యాలయం లోపలికి వివరాలను నమోదు చేస్తే తప్ప అనుమతి ఇవ్వటం లేదు. తాజాగా సోమవారం వార్తల సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులకు చేదు అనుభవం ఎదురయింది. ఎటువంటి సమాచారంను రిజిష్టర్‌లో నమోదు చేయకుండా జీఎం కార్యాలయంలో లోపలికి ఎందుకు ప్రవేశించారనే కారణంతో సోమవారం విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటి ఉద్యోగిని అప్పటికప్పుడే పిలిపించి చార్జీషీట్ ఇచ్చినట్లు తెలిసింది. అంతే కాకుండా సింగరేణికి సంబందించిన వివరాలు వార్త సేకరణ నిమిత్తం కావాలని సెక్యూరిటి పాయింట్ నుండి ఫోన్ చేసిన మరో జర్నలిస్టుకు సదరు అధికారి అవసరమైన సమాచారంను రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ యాక్టు ద్వారా తీసుకోవాలని సూచించి, లోనికి మాత్రం అనుమతి ఇవ్వలేదు. జర్నలిస్టులకే కాకుండా సింగరేణి కార్మికులు తమ పనుల నిమిత్తం వస్తే ఏ విభాగంకు వెళుతున్నారో తెలుసుకోవటం, ఏ పని మీద వస్తున్నారో తెలుసుకొని ఏరియా స్థాయి ఉన్నతాధికారికి రహస్యంగా చేరవేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో కొంత కార్మికులకు గత కొంత కాలంగా తలనొప్పిగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ మాట్లాడుతూ సింగరేణి జీఎం కార్యాలయంకు తమ పనుల నిమిత్తం వచ్చే వారు ఎవరైనా తప్పనిసరిగా వివరాలను తెలియపరిస్తే సంబందిత అధికారి అనుమతి లభించిన అనంతరం లోపలికి అనుమతి ఇవ్వటం జరుగుతుంది. జర్నలిస్టులకు సైతం ఇదే విధానం వర్తిస్తుంది. నిబంధనల ప్రకారం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వారు పనిచేయాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా పనులు చేస్తే శాఖపరంగా చర్యలు తప్పవు. కొంత మంది పనికట్టుకొని కార్యాలయంలోకి ప్రవేశించి ఉద్యోగుల సమయాన్ని వృదా చేస్తున్నందున తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని ఆదేశాలు జారీ చేశామని వివరణ ఇచ్చారు.

## సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌ను సన్మానించిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

నర్సంపేట, జూలై 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌కు నూతనంగా ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.వి.చలపతిని నర్సంపేట ఎన్ఎస్‌యూఐ పట్టణకమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయుల బదిలీలో భాగంగా నర్సంపేట సోషల్ వెల్ఫేర్‌కు ప్రిన్సిపాల్‌గా వచ్చిన చలపతిని ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను హాస్టల్ విద్యార్థులకు కావలసిన వసతులవ వారితో చర్చించి విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా చొరవ చూపాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యూఐ బృందం ఉపాధ్యాయులకు, అధికారులకు వారధిగా అందుబాటులో ఉంటామని, హాస్టల్ విద్యార్థులకు ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ని కోరడం జరిగింది. అనంతరం వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎన్‌టిఆర్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే హామి

### -కౌన్సిలర్ పాషా

నర్సంపేట, జూలై 22, ప్రభాతవార్త



పట్టణంలోని 12వ వార్డు లోతట్టు ప్రాంతమైన ఎన్‌టిఆర్ నగర్‌ను అభివృద్ది చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సుకుమం వ్యక్తం చేశారని ఆ వార్డు కౌన్సిలర్ మహ్మద్ పాషా తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ రజిని కిషన్ అధ్యక్షతన జనరల్‌బడి సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 12వ వార్డు ప్రజల కష్టాల గురించి ఎమ్మెల్యేకు వివరించగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. అంగడి రోడ్డు నుంచి ఎన్‌టిఆర్ నగర్ వరకు ఉన్న ప్రాంతమంతా లోతట్టు ప్రాంతమైనందున ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ ప్రాంతమంతా జలమయమై ఎన్‌టిఆర్‌నగర్ వాసులు నీళ్లలో కాలం వెల్లదీస్తున్నారన్నారు. వీరిని ఆదుకోవడం కోసం అంగడి రోడ్డు నుంచి ఎన్‌టిఆర్‌నగర్ వరకు రోడ్డు నిర్మాణంతో పాటు అవసరమైన చోట కల్వార్టులు నిర్మించి సైడు కాల్వలు నిర్మిస్తే వారి కష్టాలు తీరుతాయని తెలుపడంతో ఇందుకు ఎమ్మెల్యే మాధవరెడ్డి లోతట్టు ప్రాంత ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారని పాషా తెలిపారు.

## రైతు భీమాకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

నర్సంపేట, జూలై 22,ప్రభాతవార్త

ఇంతకు ముందు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి మెందు అశోక్ తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగి ఉండి పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వయసు ఆధార్ కార్డు ప్రకారమే పరిగణిస్తారన్నారు. ఎన్నిచోట్ల భూమి ఉన్న ఒకచోట మాత్రమే బీమా సౌకర్యం ఉంటుందన్నారు. రైతులు స్వయంగా వచ్చి నామినేషన్ ఫారమ్ మీద సంతకం చేసి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు ఇవ్వాలన్నారు. ధరణి పోర్టల్‌లో జూన్ 28 2024వ తేదిలోపు పట్టా తీసుకున్న రైతులు కొత్తగా ఆర్‌వో ఎఫ్ఆర్ పట్టా అయిన రైతులు ఈ పథకానికి అర్హులన్నారు.

## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, కేటీపీపీ భూములు సరిహద్దులు ఏర్పాటు, తాడిచర్ల ఆర్ అండ్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుంఐ ఘణపురం మండలంలోని చెల్పూరు నుండి కేటీపీపీకి 17 కిలోమీటర్లకు 133ఎకరాల భూమి సేకరణ చేయల్సి ఉండగా సుమారు 14 కిలోమాటర్లు భూసేకరణ జరిగిందని భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని మిగిలిన 3.5 కిలో మీటర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సిపల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరపాలని తెలిపారు. కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్టు నుంఐ కేటిపిపి వరకు ఏర్పాటు చేయబోయే మరొక కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమి ఆక్రమణ కాకుండా సర్వే నిర్వహించి భూములకు సరిహద్దులను ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెన్స్ అసైండ్ భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కెటిపిపి నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తాడిచర్ల భూనిర్వాసితులకు ఇంటి స్థలాలు బదులుగా పరిహారం అందించడానికి చర్యలు చేపట్టాలని, కాపురం గ్రామం వద్ద అబాది-భూమి 6.31 ఎకరాలు కోసం అవార్డు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, కేటిపిపి సివిల్ ఇంజనీర్ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వృద్ధురాలు మృతి

కాటారం, జూలై 22, ప్రభాతవార్త



చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడిన వృద్దురాలు మూడు రోజుల తర్వాత శవమై తేలిన సంఘటన కాటారం మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన సంతోషం మల్లమ్మ (75) అనే వృద్దురాలు గత కొంత కాలంగా తన పెద్ద కూతురు కొడుకు వద్ద ఉంటుంది. ఈ నెల 19న మల్లమ్మ కాటారంలోని చిన్న కూతురు బొమ్మ భవాని ఇంటికి వెళ్లి ఆస్పత్రిలో చూయించుకుంటానని ఇంటి నుండి బయల్దేరి వచ్చింది. మూడు రోజులు గడిచినప్పటికి మల్లమ్మ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు భవానిని అడిగి తెలుసుకోగా తన వద్దకు రాలేదని చెప్పడంతో ఆచూకి కోసం తెలిసిన వారి ఇళ్లలో, బంధువుల ఇళ్లలో ఆరా తీసినప్పటికి ఆచూకి లభించలేదు. కాగా సోమవారం ఉదయం ఓ వృద్దురాలి మృతదేహం కాటారం..పాత చెరువు నీటిలో కొట్టుకు వచ్చింది. గమనించిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మల్లమ్మ చిన్న కూతురు భవాని తన తల్లి మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. మల్లమ్మ పాత చెరువులోకి వెళ్లే కాలువ దగ్గర మూత్రం కోసం వెళ్లగా ప్రమాదవశాత్తు పడిపోయినట్లు ఆమె మనుమడు బాల్నే లక్ష్మణ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా చెరువులోకి కొట్టుకపోయి మృతి చెందినట్లు తెలిపారు. లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

## 20 అడుగులకు చేరిన గణపసముద్రం నీటిమట్టం


గణపురం, జూలై 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సు నీటిమట్టం 20 అడుగులకు చేరుకుంది.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బుద్దారం, మైలారం గ్రామాల నుండి వరద నీరు సరస్సుకు చేరడంతో 14 అడుగులకు ఉన్నటువంటి నీటిమట్టం సోమవారం నాటికి 20 అడుగులకు చేరుకుంది. సరస్సు పూర్తి నీటిమట్టం 30 అడుగుల ఉండగ 20 అడుగులు చేరుకోగా మరో 10 అడుగులు నీరు సరస్సులోకి వస్తే మత్తడి కురుస్తుంది. ఇప్పటికే సరస్సు ఆయకట్టు కింద ఉన్న రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన వరి నాట్లకు సిద్దమయ్యారు. కురుస్తున్న భారీ వర్షాలకు సరస్సుకు నీటిమట్టం చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కాటారం ప్రభుత్వ పాఠశాలలో చోరీ

### -పాఠశాలలో దుండగులు పగలగొట్టిన బీరువా

కాటారం, జూలై 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఆఫీస్ రూం తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బీరువాలను తెరిచి కాగితాలను చిందరవందర చేశారు. విద్యార్థులకు సంబంధించిన రికార్డులు, ఆఫీస్ ఫైల్స్ ఉన్న బీరువాను దుండగులు ఓపెన్ చేయడానికి ప్రయత్నించారు. కొన్ని ఫైల్స్‌ను దుండగులు ఎత్తుకొని పోయినట్లు తెలిసింది. సోమవారం ఉదయం పాఠశాల తెరవడానికి వచ్చిన ఉపాధ్యాయులు గుర్తించి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడికి సమాచారం అందించారు. చోరికి పాల్పడినట్లు గుర్తించిన ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, జూలై 22, ప్రభాతవార్త

132 కేవి మంథని నుండి 132 కేవి కాటారం వచ్చే లైన్ యొక్క మరమ్మత్తుల కారణంగా కాటారం, కొయ్యూరు, మహాదేవపూర్, పలిమల మండలాలలో నేడు మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కేవలం సింగిల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున వినియోగదారులందరూ గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.